# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పేదలకు అండగా నిలవడమే నా తొలి ప్రాధాన్యత. నేను ఎల్లప్పుడూ ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచిస్తాను. ఆస్తులు సృష్టించి సమానంగా పంపిణీ జరగాలి. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలో నిలవాలనేదే నా ప్రధాన లక్ష్యం. నా లక్ష్యానికి అటంకాలు కలిగించేందుకు అనేక మంది ప్రయత్నం చేస్తున్నారు. అక్రమ అరెస్టులు నన్ను... నా ప్రజల నుండి వేరు చేయలేవు. ప్రభుత్వ అక్రమాలపై నా పోరాటాన్ని ఆపలేవు.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



# మోత మోగింది... వినపడిందా సైకో



# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

పేదలకు అండగా నిలవడమే నా తొలి ప్రాధాన్యత. నేను ఎల్లప్పుడూ ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచిస్తాను. ఆస్తులు సృష్టించి సమానంగా పంపిణీ జరగాలి. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలో నిలవాలనేదే నా ప్రధాన లక్ష్యం. నా లక్ష్యానికి అటంకాలు కలిగించేందుకు అనేక మంది ప్రయత్నం చేస్తున్నారు. అక్రమ అరెస్టులు నన్ను... నా ప్రజల నుండి వేరు చేయలేవు. ప్రభుత్వ అక్రమాలపై నా పోరాటాన్ని ఆపలేవు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదు: బాలకృష్ణ 2

సీఐడీ చీఫ్ సంజయ్‌ని కూడా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు: వర్ల రామయ్య 4

జగనన్న సురక్ష పథకం ప్రచారార్భాటమే: ఎమ్మెల్యే డోలా 6




# మోత మోగింది!

## ఢిల్లీలో లోకేశ్... రాజమండ్రిలో బ్రాహ్మణి మోత మోగించారు!

## సత్యమేవ జయతే!

### చెడు నుంచి రాష్ట్రం బయట పడుతుంది: భువనేశ్వరి

హైదరాబాద్: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిర్వహించిన మోత మోగిద్దాం! అనే కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి హైదరాబాద్‌లోని తన నివాసంలో డ్రమ్స్ మోగించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రోజు తాము చేస్తున్న ఈ శబ్దం ప్రజలు అందరికీ చేరుతుంది అన్నారు. చంద్రబాబు నాయుడు నీతి నిజాయితీ కలిగిన నేత అన్నారు. ఈ పోరాటంతో చెడు నుంచి రాష్ట్రం బయట పడుతుంది అని అన్నారు. సత్యమేవ జయతే అని నినదించారు.

అమరావతి: తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా తెదేపా వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టింది. చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి 7 గంటల నుంచి రాత్రి 7.05 గంటల వరకు ఐదు నిమిషాల పాటు ప్రజలంతా సీఎం జగన్‌కు వినిపించేలా ఏదో ఒకరకంగా మోత మోగించాలని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, నారా బ్రాహ్మణి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. దీనిపై స్పందించిన తెదేపా శ్రేణులు చంద్రబాబు మద్దతు దారులు మోత మోగించారు. ఏపీ వ్యాప్తంగా పట్టణాలు, నగరాలు, మండల కేంద్రాల్లో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. పళ్లాలు, డప్పులు, ఈలలు, హారన్ల శబ్దాలతో మోత మోగించారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లోనూ చంద్రబాబుకు సంఘీభావంగా ప్రజలు 'మోత మోగిద్దాం' కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత కాలమానం ప్రకారం వివిధ దేశాల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. నిరసన తెలిపిన వీడియోలను పలువురు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఢిల్లీలో నారా లోకేశ్, ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, రఘురామ కృష్ణ రాజు, రామ్మోహన్ నాయుడు గంట కొట్టి, ప్లేట్లు మోగించారు. రాజమహేంద్రవరంలో నారా బ్రాహ్మణి, చిన రాజప్ప తదితరులు విజిల్ వేసి, డప్పు కొట్టారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పార్టీ జాతీయ కార్యాలయంలో మోత మోగించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, బొండా ఉమామహేశ్వరరావు, మాజీమంత్రులు గంటా శ్రీనివాసరావు, దేవినేని ఉమామహేశ్వరరావు,పీతల సుజాత, అలపాటి రాజేంద్రప్రసాద్, బుచ్చిరామ్ ప్రసాద్, దేగల ప్రభాకర్, ఎం.ధారునాయక్, పాతర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాదులో డప్పు కొట్టి మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు నిరసన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం 'మోత మోగిద్దాం'లో మాజీ స్పీకర్ ప్రతిభా భారతి పాల్గొన్నారు. కర్ణాటకలో వివిధ ప్రాంతాల్లో 'మోత మోగిద్దాం' కార్యక్రమం చేపట్టారు. బెంగళూరు, బళ్లారి, రాయచూరు, బెల్గాం, హుబ్లీలలో ప్రజలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల టీడీపీ వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి.

## జగన్ మాదిరిగా వాయిదాలు కోరను

### సీఐడీ విచారణను ధైర్యంగా ఎదుర్కొంటా: లోకేష్



న్యూఢిల్లీ: జగన్ మాదిరిగా వాయిదాలు కోరనని సీఐడీ విచారణను ధైర్యంగా ఎదుర్కొంటానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో సీఐడీ ఇచ్చిన నోటీసుపై స్పందించారు. ప్రభుత్వంపై చేస్తున్న పోరాటం శాంతియుతంగా ఉండాలని చంద్రబాబు చెప్పారు. ఇందులో భాగంగానే సైకో జగన్‌కు వినిపించేలా మోత మోగించాం.పార్టీ శ్రేణులతో పాటు ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైకాపా అనుబంధ విభాగంలా సీఐడీ మారింది. సంబంధంలేని వ్యక్తులను కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డే లేదు.. కానీ, అవినీతి జరిగిందని కేసు పెట్టారు. గత కొన్ని రోజులుగా లోకేష్ కనిపించడం లేదని దుష్ప్రచారం ఎందుకు చేశారని నా వద్దకు వచ్చిన సీఐడీ అధికారులను ప్రశ్నించా. మీ కోసం ఎప్పుడూ ఢిల్లీకి రాలేదని అధికారులు చెప్పారు. ఇలాంటి దుష్ప్రచారం చేయడం కరెక్టు కాదని వారికి స్పష్టం చేశా. ఈ ప్రచారాన్ని సీఐడీ ఖండించకపోతే న్యాయపోరాటం చేస్తాం. మాకున్న 8.85 ఎకరాలు అమరావతి కోర్ క్యాపిటల్ నుంచి

- మిగతా 2లో..

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా..
గాంధీ జయంతి సందర్భంగా

## రేపు భువనేశ్వరి నిరాహార దీక్ష

- చంద్రబాబు చేసిన తప్పేంటి.. అరెస్ట్ చేసి 22 రోజులైనా ఒక్క ఆధారం సేకరించలేకపోయారు
- జగన్ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు
- అధినేత అరెస్ట్‌తో కలత చెంది చనిపోయినవారి కుటుంబాలకు అండగా ఉంటాం
- పీఏసీ సమావేశం వివరాలు వెల్లడించిన అచ్చెన్నాయుడు

2

## గాంధీ జయంతి రోజున జైల్లో చంద్రబాబు దీక్ష

### జగన్ గూబ గుయ్‌మనేలా మోత మోగించారు: అచ్చెన్న

- చంద్రబాబు, భువనేశ్వరి దీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘీభావ దీక్షలు చేపట్టాలని పిలుపు




అమరావతి: జగన్మోహన్‌రెడ్డి గూబ గుయ్‌మనేలా తెలుగు ప్రజలు మోతమోగించారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి టీడీపీ జాతీయ కార్యాలయంలో మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అచ్చెన్న మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మోత మోగిద్దాం అంటూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి గూబ గుయ్యుమన్నట్టుగా మోతమోగించి నిరసన తెలిపారన్నారు.

- మిగతా 3లో..

## పసి పిల్లలకు ఇచ్చే పాలను కూడా వదలవా సైకో జగన్!

- అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పాల ప్యాకెట్లపై లోకేశ్ విమర్శలు
- జగన్ బొమ్మతో ఉన్న ఆ ప్యాకెట్లు గ్యాస్ బాంబుల్లా ఉబ్బి పేలుతున్నాయని మండిపాటు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై టీడీపీ యువనేత నారా లోకేశ్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. పసి పిల్లలకు ఇచ్చే పాలను కూడా వదలవా సైకో జగన్ అని మండిపడ్డారు. రాష్ట్రంలో జే బ్రాండ్ల మద్యంతో లక్షలాది మహిళల తాళిబొట్లు తెంచుతున్న సైకో జగన్ అవినీతి దాహం పరాకాష్ఠకు చేరిందని విమర్శించారు. పాపపు సొమ్ము కోసం పసిపిల్లలు, బాలింతలకు ఇచ్చే పాలను సైతం కల్తీ చేస్తూ కాలకూట విషంగా మార్చారని దుయ్యబట్టారు. అంగన్వాడీ కేంద్రాలకు ఇప్పటి వరకు టెట్రా ప్యాకుల్లో సరఫరా చేస్తున్న పాలను... తాజాగా సైకో జగన్ ముఖారవిందంతో లీటరు పాలిథిన్ పొచుల్లో సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 3వ తేదీన ప్యాక్ చేసినట్టుగా చెప్పబడుతున్న ఈ పాల ప్యాకెట్లకు డిసెంబర్ 2వ తేదీ వరకు ఎక్స్ పైరీ డేట్ ఉన్నా... సరఫరా చేసిన రెండు రోజులకే గ్యాస్ బాంబుల్లా ఉబ్బి పేలుతున్నాయని చెప్పారు. ఇవి చూశాక రక్తం రుచిమరిగిన మృగానికి, అడ్డగోలు సంపాదనకు అలవాటు పడిన జగన్ రెడ్డికి పెద్ద తేడా ఏమీ లేదనిపిస్తోందని లోకేష్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ బొమ్మ ముద్రించి, బాగా ఉబ్బిపోయి ఉన్న పాల ప్యాకెట్ల వీడియోను లోకేష్ తన ట్వీట్‌తో పోస్ట్ చేశారు.

### జగన్ మాదిరిగా వాయిదాలు కోరను సీఐడీ విచారణను ధైర్యంగా ఎదుర్కొంటా: లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

40 కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. హెరిటేజ్ ప్లాంట్ పెట్టాలనే ఆలోచనతో ఆనాడు భూమి కొనుగోలు చేసి ఉండొచ్చు. నేను మంత్రి అయిన తర్వాత హెరిటేజ్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేశా. ఏనాడూ తప్పు చేయలేదు. జగన్ మాదిరిగా క్విడ్ ప్రోకోతో పవర్ ప్లాంట్, పేపర్, ఛానల్ పెట్టలేదు. హైదరాబాద్, బెంగళూరు, తాడేపల్లిలో ప్యాలెస్‌లు... ఇతర అస్తులు ఎక్కడ కూడా వారి పేరుతో ఉండవు. మాకు సంబంధించిన ఆస్తులు మొత్తం మా పేరుతోనే ఉన్నాయి.

**ధైర్యంగా నోటీసులు తీసుకున్నా...**

జగన్ మాదిరిగా వాయిదాలు కోరి తప్పించుకునే అలవాటు నాకు లేదు. పదేళ్లుగా జగన్, విజయసాయిరెడ్డి బెయిల్‌పై బతుకుతున్నారు. వారు విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలి. వాళ్ల మాదిరిగా తల్లిని ఆసుపత్రిలో పెట్టి సీబీఐ నుంచి తప్పించుకునేందుకు మేం నాటకాలు ఆడలేదు. సీఐడీ అధికారులు వస్తే ధైర్యంగా నోటీసులు తీసుకున్నా. మాపై దొంగ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇన్నర్ రింగ్‌రోడ్డుకు సంబంధించి ఎలాంటి తప్పు జరగలేదు. తప్పుడు కేసులు నిలబడవు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి డబ్బులు విడు దల చేస్తూ సంతకాలు చేసిన అజేయ కల్లం, ప్రేమ్‌చంద్రారెడ్డి పేర్లు ఎందుకు ఎఫ్‌ఐఆర్‌లో లేవో సీఐడీ చెప్పాలి. ఇది కక్ష సాధింపు తప్ప మరొకటి కాదు. ఎలాంటి ఆధారాలు లేని కేసు ఇది. న్యాయ పోరాటం చేస్తాం. కచ్చితంగా న్యాయమే గెలుస్తుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు.

### పవన్ కల్యాణ్ వారాహి యాత్రకు సంపూర్ణ మద్దతు తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదన్న బాలకృష్ణ



నంద్యాల: జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి విజయ యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్లో శనివారం టీడీపీ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ తప్పుడు కేసులకు తాము భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. తప్పు చేయనప్పుడు దేవుడికి కూడా భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబును అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రాజకీయ కక్షతోనే కేసు పెట్టారని అన్నారు. ఈ సమావేశంలో బాలకృష్ణతో పాటు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, నక్కా ఆనంద్ బాబు, అశోక్‌బాబు, బీద రవిచంద్ర, నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా.. గాంధీ జయంతి సందర్భంగా

# రేపు భువనేశ్వరి నిరాహార దీక్ష

- చంద్రబాబు చేసిన తప్పేంటి.. అరెస్ట్ చేసి 22 రోజులైనా ఒక్క ఆధారం సేకరించలేకపోయారు
- జగన్ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు
- అధినేత అరెస్ట్‌తో కలత చెంది చనిపోయినవారి కుటుంబాలకు అండగా ఉంటాం
- పీఏసీ సమావేశం వివరాలు వెల్లడించిన అచ్చెన్నాయుడు



అమరావతి: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమఅరెస్ట్‌కి నిరసనగా అక్టోబర్ 2న గాంధీ జయంతి నాడు ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఒక్కరోజు నిరాహారదీక్ష చేస్తారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. నంద్యాలలో శనివారం పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటీ(పీఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో రాష్ట్రవ్యాప్తంగా గుండెపోటుతో చనిపోయిన వారికి నివాళులర్పించారు. సమావేశం అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ...చంద్రబాబు నాయుడు బయటకి వచ్చిన తరువాతవారి కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పివారికి అండగా నిలబడే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ అక్టోబర్ 2న ఒక రోజు పాటు భువనేశ్వరి నిరాహారదీక్ష చేయనున్నారు. అలానే అదే రోజు రాత్రి 7 గంటలకు చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ మద్దతు తెలిపిన దేశంలోని, రాష్ట్రంలోని ప్రజలందరూ కూడా ఒక 5 నిమిషాల పాటు తమ ఇంట్లోని లైట్స్ అన్నిటినీ ఆపేసి వరండాలోకి వచ్చి కొవ్వొ త్తులతో నిరసన తెలియజేయాలి. జనసేన-తెలుగుదేశం పార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం. అతి త్వరలోనే జనసేన నుంచి ఐదుగురిని, టీడీపీ నుంచి ఐదిగురిని ఎంపిక చేసి ఈ కమిటీ ద్వారా క్షేత్ర స్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే మండల, గ్రామ, నియోజకవర్గ స్థాయిలో జనసేన-టీడీపీ కలిసి పని చేస్తున్నాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో టీడీపీ శ్రేణులు, నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. గత నాలుగు సంవత్సారాల నుంచి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలపై మాట్లాడే స్వేచ్ఛ, హక్కు ఈ రాష్ట్రంలో లేదు. నోరెత్తి మాట్లాడే వాళ్ళపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూడా వైసీపీ ఓడిపోయి తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తుందని సర్వేలన్ని చెప్తున్నా కూడా ఇంకా పిచ్చెక్కి అక్రమ కేసులు పెడుతున్నారు. ఈ రోజు జరిగిన సమావేశంలో కేసుల మీద కీలకంగా చర్చించాం. పార్టీ తరుపున లీగల్‌గా అందరికి సహాయ సహకారాలు అందిస్తున్నాం. నీటి పారుదల ప్రాజెక్టుల సందర్శనకు అంగళ్ల పర్యటనకు చంద్రబాబు వెళ్ళేటప్పుడు మా పైనే దాడులు చేసి, మా మీదే హత్య ప్రయత్నం చేసి తిరిగి మా నాయకుడి పైన, వందలాది కార్యకర్తలపైన అక్రమ కేసులు పెట్టి రెండు మాసాల నుంచి జైలులో పెట్టారు. వారికి కూడా పార్టీ తరుపున లీగల్‌గా సహకరించటంతో వారు బెయిల్‌పై విడుదలయ్యారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు చెప్తున్నా... ఎవరూ భయపడకండి. మన పోరాటాన్ని కొనసాగిద్దాం. ఎవరి మీద అయితే అక్రమ కేసులు పెట్టారో వారందరికి పార్టీ తరపున లీగల్‌గా సహకరిస్తాం.ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమాలు అన్నీ కూడా అక్టోబర్ 3 వరకు కొనసాగించాలని పీఏసి మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నాం. జగన్‌రెడ్డి కావాలని నాపై అక్రమకేసుపెట్టి జైలులో పెట్టారు. నా మీదే కాదు ఎంతో మందిపై అక్రమ కేసులు పెట్టారు. వైసీపీ అక్రమ కేసులన్నీ ధైర్యంగా, న్యాయపరంగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు వెళ్తున్నాం. అన్ని పార్టీలతో పాటు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలతో పాటు తటస్థులు కూడా ముందుకు వస్తున్నారు. చరిత్రలో ఎంతో మంది నాయకులు అరెస్ట్ అయ్యారు. చంద్రబాబు చేసిన తప్పు ఏంటి? ఈరాష్ట్రాన్ని బాగు చేయటమా? మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించ టమా? సంక్షేమ పథకాలు ఇవ్వటమా? ప్రతిపౌరుడు, తెలుగు వాడు ప్రపంచంలో అగ్రగామిగా ఉండాలని రోజుకు 18గంటలు పనిచేయటం ఆయన చేసిన తప్పా? విచిత్రమైన కేసుపెట్టి, ఎటువంటి ఆధారాలు లేకుండా ఊహాజనితంగా కేసుపెట్టి అరెస్ట్ చేసి 22రోజులు అయింది.

22రోజులు అయినా కూడా ఒక్క ఆధారం కూడా సేకరించ లేక పోయారు. గతంలో ఎప్పుడూ హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగు లు బయటకి వచ్చిన సందర్భంలేదు. ఒక మహా నాయకుడి కోసం ఓఆర్ఆర్‌పై ర్యాలీ చేయటం మొదటి సారి. తప్పుడు కేసులు పెట్టడం వైసీపీకి అలవాటు. 22రోజుల నుంచి చంద్రబాబు జైలులో ఉన్నా ఎక్కడా కూడా ఒక్క కార్యక్రమం కూడా ఆగలేదు. ఎక్కడా పౌరుషం,పోరాటం ఆగలేదు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నిర్మించిన పార్టీ. ప్రతి నాయకుడు,ప్రతికార్యకర్త ఒక చంద్రబాబునాయుడే. లోకేష్‌బాబుని అరెస్ట్ చేస్తారు అనేది ఊహాజనితం. ఎన్ని కేసులు పెట్టినా, ఏ రకంగా ఇబ్బంది పెట్టినా భయపడే ప్రసక్తే లేదు. మేము పోరాటం చేస్తాం. ఎప్పుడు ఎన్నికలు జరిగిన సరే జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలపటానికి సిద్ధంగా ఉన్నారని అచ్చెన్నాయుడు అన్నారు.

# ఐఆర్ఆర్ కేసులో 4న విచారణకు రావాలని లోకేష్‌కు సీఐడీ నోటీసులు



అమరావతి: ఇన్నర్‌రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) కేసులో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. అక్టోబరు 4న ఉదయం 10గంటలకు సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని 41ఏ కింద నోటీసు జారీ చేశారు. లోకేష్ ప్రస్తుతం ఢిల్లీలోని అశోకారోడ్‌లో ఉన్న గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో ఉన్నారు. దీంతో సీఐడీ అధికారులు దిల్లీలోని ఎంపీ కార్యాలయానికి వెళ్లి లోకేష్‌కు నోటీసులు అందజేశారు. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎలైన్‌మెంట్ వ్యవహారంపై గతేడాది నమోదుచేసిన కేసులో ఏ14గా లోకేశ్ పేరును సీఐడీ ఇటీవల చేర్చింది. ఈ నేపథ్యంలో హైకోర్టులో లోకేష్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ వాదనలు వినిపించారు. ఈ కేసులో లోకేష్‌కు సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసులు ఇస్తామని... దానికి సంబంధించిన నిబంధనలు పాటిస్తామని ఏజీ కోర్టుకు తెలిపారు. సీఆర్‌పీసీ 41ఏ నోటీసులు అంటే అరెస్ట్ ప్రస్తావన రానందున... ముందస్తు బెయిల్‌పై విచారణను ముగిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. ఈ క్రమంలో సీఐడీ అధికారులు లోకేశ్‌కు 41ఏ కింద నోటీసులు జారీ చేశారు.

నోటీసులిచ్చేందుకు వచ్చిన సీఐడీ అధికారులకు లోకేష్ షేక్ హ్యాండ్ ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో ఉన్న లోకేష్ వద్దకు సీఐడీ అధికారులు వెళ్లారు. లోకేష్‌కి సీఐడీ అధికారులు 41ఏ నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకుని ఢిల్లీ ఎప్పుడొచ్చారని సీఐడీ అధికారులను లోకేష్ అడగడంతో వారు స్పందిస్తూ ఉదయమే వచ్చామంటూ బదులిచ్చారు. ఇప్పటికే వాట్సాప్‌లో నోటీసు అందుకుని రిసీవ్‌డ్ అని రిప్లై కూడా పెట్టా కదా అని లోకేష్ అన్నారు. వాట్సాప్ మెసేజ్ చేరే లోపే తాము ఢిల్లీ వచ్చినందున భౌతికంగా కూడా నోటీసు ఇద్దామని వచ్చామని లోకేష్‌కు తెలిపారు. రాక రాక వచ్చినందున కాఫీ లేదా టీ ఆతిథ్యం తీసుకోవాలని సీఐడీ అధికారులను లోకేష్ కోరారు. నోటీసు అందుకున్నట్లు సంతకం పెట్టాలని కోరారు. నోటీసు చదవకుండా సంతకం ఎలా పెట్టామంటారని లోకేష్ ప్రశ్నించారు. నోటీసులోని పలు పదాల పట్ల లోకేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ దశలోనే నేరస్థుడిగా ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. కొన్ని వ్యాఖ్యాలు పొరపాటున తప్పు వచ్చాయని సీఐడీ అధికారులు వివరణ ఇచ్చారు. కట్, కాపీ, పేస్ట్ విధానం అమలు చేసినట్లు ఉన్నారంటూ సీఐడీ అధికారులతో లోకేష్ అన్నారు.

## వారాహి యాత్ర విజయవంతం కావాలి: లోకేష్



అమరావతి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం నుంచి ప్రారంభించనున్న నాలుగో విడత వారాహి యాత్ర విజయవంతం కావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆకాంక్షించారు. అవనిగడ్డలో జరిగే వారాహి బహిరంగ సభకు సైకో జగన్ సర్కార్ అడ్డంకులు సృష్టించే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వారాహి యాత్ర విజయవంతం చేసేందుకు జనసేనతో కలిసి టీడీపీ శ్రేణులు నడవాలని కోరుతూ లోకేష్ ట్వీట్ చేశారు.

### జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనానికి చంద్రబాబు పిటిషన్ కేటాయింపు

న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు అక్టోబరు 3కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. తాజాగా, సెలవుల అనంతరం, చంద్రబాబు పిటిషన్‌ను విచారించే ధర్మాసనాన్ని ఖరారు చేశారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారించనుంది. 6వ నెంబరు కోర్టులో ఈ విచారణ జరగనుంది. చంద్రబాబు తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది ఈసారి ప్రత్యక్షంగా హాజరై వాదనలు వినిపించనున్నారు.

# ఆలస్యమైనా అంతిమంగా న్యాయమే గెలుస్తుంది

### చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన మోతమోగిద్దాం కార్యక్రమంలో నారా బ్రాహ్మణి

రాజమహేంద్రవరం: ఆలస్యం అయినా అంతిమంగా న్యాయమే గెలుస్తుందని నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి అన్నారు. ప్రజల ప్రేమాభిమానాలు, దేవుడి ఆశీస్సులతో చంద్రబాబు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ పిలుపునిచ్చిన మోత మోగిద్దాం కార్యక్రమంలో రాజమహేంద్రవరంలోని విద్యానగర్‌లో పెద్దఎత్తున మహిళలతో కలసి నారా బ్రాహ్మణి పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ఢమరుకంతో శబ్దం వినిపించిన అనంతరం విజిల్ ఊది, డప్పుకొట్టి బ్రాహ్మణి తన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ.. "మోతమోగిద్దాం" అనే పిలుపు కేవలం చంద్రబాబుకు మద్దతు తెలపడం ఒక్కటే కాదని... న్యాయం జరగాలని కోరుకునే కార్యక్రమం అని పేర్కొన్నారు. న్యాయం గెలవాలి.. న్యాయమే తప్పకుండా గెలుస్తుందన్నారు. టీడీపీ చేపట్టిన మోత మోగిద్దాం కార్యక్రమంలో పిలుపులోపాల్గొన్న రాష్ట్ర ప్రజలకు, మహిళలకు బ్రాహ్మణి ధన్యవాదాలు తెలిపారు.

పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప మాట్లాడుతూ చంద్రబాబును ఎలాగైనా జైల్లో పెట్టాలన్న ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం కేసులు పెట్టిందన్నారు. లోకేష్ పైనా అక్రమ కేసులు బనాయించారని, దీన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నిరసన తెలుపుతున్నారన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టారన్న బాధ ప్రతిఒక్కరిలో ఉందని, జగన్‌ను ఓడించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. ప్రపంచ, దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతుగా కదం తొక్కుతున్నారని అన్నారు.




రాష్ట్రంలో 30 యాక్ట్ ద్వారా ప్రజలు రోడ్లపైకి రాకూడదని, వస్తే కేసులు పెడతామని ఈ ప్రభుత్వం బెదిరిస్తోందన్నారు. చంద్రబాబు కోసం అవసరమైతే త్వరలో జైల్ భరో కార్యక్రమం కూడా చేపడతామన్నారు. లోకేష్‌పై పెట్టిన కేసులపైనా న్యాయపరంగా పోరాడతామన్నారు. జగన్‌ను ఓడించడమే లక్ష్యంగా పని చేస్తామని, వచ్చే ఎన్నికల్లో ఓట్ల ద్వారా జగన్‌కు మోత మోగిస్తామని చిన్నరాజప్ప అన్నారు.

### గాంధీ జయంతి రోజున జైల్లో చంద్రబాబు దీక్ష

# జగన్ గూబ గుయ్‌మనేలా మోత మోగించారు: అచ్చెన్న

(మొదటి పేజీ తరువాయి)

మోత మోగించిన ప్రజానీకానికందరికీ టీడీపీ తరపున హృదయపూర్వకంగా నమస్కారాలు తెలియజేస్తున్నాం. తనకు జరిగిన అన్యాయానికి నిరసనగా గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తేదీన జైల్లో చంద్రబాబు దీక్ష చేస్తారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కేసుతో ఏ మాత్రం సంబంధంలేని చంద్రబాబు నాయుడుని అక్రమంగా 22 రోజుల నుంచి జైల్లో బంధించారు. ప్రపంచవ్యాప్తంగా చరిత్రలో నిలిచి పోయేలా ఈ రోజు చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ మోత మోగిస్తూ ప్రజలు సంఘీభావం తెలిపారు. ఇప్పటికైనా బేషరతుగా జగన్ మోహన్‌రెడ్డి క్షమాపణలు చెప్పి చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, ఆయన వెంటనే విడుదల చేయాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.

తెలుగుదేశంపార్టీ నాయకులు, శ్రేణులు 22 రోజుల నుంచి శాంతియుతంగా, ఎవరి ఆస్తులకు నష్టం కలగకుండా, ప్రజా జీవితాలకు ఇబ్బందులు కలగ కుండా అలుపెరగకుండా పోరాటం చేస్తున్నారు. నిరాహార దీక్షలు, జలదీక్షలు, పాదయాత్రలు చేస్తున్నారు. టీడీపీ నేతల నిరసనలను పోలీసులు అణదొక్కాలని చూస్తున్నా.. ఈ రోజు ప్రజలు స్వచ్ఛందంగా ప్రపంచ వ్యాప్తంగా నిరసన తెలిపారు. 70 దేశాల్లో చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు ఖండిస్తూ నిరసనలు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఏం తప్పు చేశారు?.. ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచ స్థాయిలో పెంచడమే ఆయన చేసిన తప్పా? ఏపీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే ఆయన చేసిన తప్పా?.. దేశంలో ఎక్కడా లేని విధంగా టెక్నాలజీ తీసుకొచ్చి ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టి అందరికీ ఉద్యోగాలు వచ్చేలా చేసి ప్రతి ఒక్కరికీ ఆర్థిక పరిపుష్టిని కలిగించడమే చంద్రబాబు నాయుడు చేసిన తప్పా అని ప్రతి పౌరుడు నిరసన తెలిపిన సంగతిని ప్రభుత్వం గుర్తించాలి.

అధినేత బయటకొచ్చే వరకు రాష్ట్రంలో ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. నారా లోకేష్, నారా బ్రాహ్మణి చిన్న పిలుపుతో ఈ కార్యక్రమం భారీ స్థాయిలో మోత మోగింది. ఈ నిరసనతో ప్రజలు ఎంత బాధ, ఆవేదనతో ఉన్నారో అర్థమవుతోంది. ఈ కార్యక్రమానికి సహకరించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.

అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున నారా భువనేశ్వరి దీక్ష చేసేందుకు నిర్ణయించారు. భువనేశ్వరి దీక్షకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు దీక్షలు చేయాలని పార్టీ నిర్ణయించింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. అక్రమ అరెస్ట్ కు నిరసనగా జైల్లోనే దీక్ష చేయాలని అధినేత చంద్రబాబు నాయుడుని వ్యక్తిగతంగా కోరుతున్నాను. తనకు జరిగిన అన్యాయంపై గాంధీ జయంతి రోజు అక్టోబర్ 2వ తేదీన టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు దీక్ష చేయనున్నారు. ఏ తప్పు చేయక పోయినా, చిన్న ఆధారం లేకుండా ఒక మహా నాయకుడిని, జాతీయ స్థాయి నేతని, తెలుగువారి కీర్తి, ప్రతిష్ఠని దేశ, ప్రపంచాల్లో చాటి చెప్పినటువంటి వ్యక్తిని ఈ రకంగా ఇంత దారుణంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టడాన్ని ప్రతి ఒక్కరు ఖండిస్తున్నాం. తప్పనిసరిగా చంద్రబాబు నాయుడు జైలు నుంచి బయటకొచ్చేంత వరకు ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామన్నారు.











ఏసీబీ విచారణ నివేదికను అడ్డం పెట్టుకుని

# సీఐడీ చీఫ్ సంజయ్‌ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు: వర్ల

- ఆ విధంగా బెదిరించే చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయించారు
- పరిధి దాటిన సంజయ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలి

అమరావతి చైతన్యరథం: ఏసీబీ విచారణ నివేదికను అడ్డం పెట్టుకుని సీఐడీ చీఫ్ సంజయ్‌ను ఈ ప్రభుత్వం కీలుబొమ్మలా ఆడిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. పరిధి దాటి వ్యవహరించిన సంజయ్‌పై రాష్ట్ర హైకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఐడీ అడిషనల్ డైరెక్టర్ ఎన్ సంజయ్ తొలుత అసలు ఆ పదవే వద్దు అనుకున్నాడన్నారు. తర్వాత ఏవో కారణాలతో కొన్నాళ్లు ఆసుపత్రిలో ఉన్నారు. తర్వాత కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఆయన ఎలాంటి సాక్ష్యాలు లేని కేసులో, అసలు తప్పే చేయని చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేశారు. ఎందుకు ఇలా జరిగిందని ఆరా తీస్తే నివ్వెరపరిచే వాస్తవాలు తెలిసాయన్నారు.. ఇటీవల ఎస్సై, సీఐల ప్రమోషన్ల విషయంలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో అవినీతి జరుగుతోందని, లక్షల్లో నగదు చేతులు మారుతోందని ఆరోపణలు వచ్చాయి. దీంతో గత ఆగస్ట్ నెలాఖరులో రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంపై ఏసీబీ దాడులు జరిగాయి. ఈ ఏసీబీ విచారణకు డీజీపీనే ఆదేశించారని కూడా సమాచారం. లంచాలు తీసుకుంటున్న అధికారులు ఎవరో తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఏసీబీ విచారణ కోరారు. ఆ విచారణలో తేనె తుట్టె కదిలింది. ఈ వ్యవహారంలో ఏసీబీ అధిపతి సంజయ్ పేరే ప్రధానంగా వినిపించింది. దీంతో సంజయ్‌ను పక్కన పెట్టారు. ఎప్పుడైనా సరే తప్పు చేశారని తేలాక సస్పెండ్ చేయడమో, అరెస్టు చేయడమో చేస్తారు తప్ప వీఆర్‌లో పెట్టరు. ఏసీబీ విభాగాన్ని నేరుగా ముఖ్యమంత్రే పర్యవేక్షిస్తారు కాబట్టి... డీజీపీ కార్యాలయంలో ఏసీబీ జరిపిన సోదాలు.. విచారణకు సంబంధించిన ఎంక్వైరీ రిపోర్ట్ బయటపెట్టే ధైర్యం ఉందా అని ముఖ్యమంత్రిని వర్ల రామయ్య ప్రశ్నించారు.

### సంజయ్‌ను బెదిరించి చంద్రబాబును అరెస్ట్ చేయించారు

ఏసీబీ విచారణలో అవినీతి చేస్తూ దొరికిన అధికారులెవరో... వారి వెనకున్న సీనియర్ అధికారులెవరో.. మొత్తంగా పోలీసుల ప్రమోషన్ల వ్యవహారం వెనకున్న పెద్ద తలకాయ ఎవరో బయటపెట్టాలి. ఏసీబీ విచారణను అడ్డం పెట్టుకొని సంజయ్‌ను ప్రభుత్వం బ్లాక్ మెయిల్ చేసింది నిజం కాదా? ముఖ్యమంత్రి గానీ... సజ్జల రామకృష్ణారెడ్డి గానీ.. డీఐజీ రఘురామిరెడ్డి గానీ వీళ్లలో ఎవరో ఒకరు దళిత అధికారి సంజయ్‌ను భయపెట్టి, చంద్రబాబును అరెస్ట్ చేయాలని ఒత్తిడి తెచ్చింది నిజం కాదా? అభూత కల్పనలతో నమోదు చేసిన కేసులో సంజయ్ ద్వారా ప్రభుత్వం చంద్రబాబు అరెస్ట్‌కు పాల్పడింది నిజం కాదా? ఏసీబీ విచారణ రిపోర్ట్‌ను అడ్డుపెట్టుకొని ఈ ప్రభుత్వం సంజయ్‌ను కీలుబొమ్మలా ఆడిస్తోందన్నది నిజమా.. కాదా? ఏసీబీ విచారణకు.. సంజయ్‌కు ఉన్న సంబంధమేంటి? వీటన్నింటికీ ప్రభుత్వం



సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి బ్లాక్ మెయిల్ చేసినందునే సంజయ్ చంద్రబాబు అరెస్ట్‌కు పాల్పడింది నిజం కాదా? అని వర్ల ప్రశ్నించారు.

### సంజయ్‌పై కోర్టు ధిక్కరణ నేరం కింద చర్యలు తీసుకోవాలి

గతంలో కేరళ హైకోర్ట్ ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా పరిధి దాటి వ్యవహరించిన సంజయ్‌పై రాష్ట్ర హైకోర్టు సమోటోగా కేసు నమోదు చేయాలని కోరుతున్నాం. దర్యాప్తు అధికారి దర్యాప్తునకు సంబంధించిన విషయాలను బయట పెట్టకూడదని కేరళ హైకోర్టు సుస్పష్టంగా పేర్కొంది. కానీ ఆ తీర్పులకు విరుద్ధంగా సీఐడీ చీఫ్ సంజయ్ హైదరాబాద్, ఢిల్లీతో పాటు పలు ప్రాంతాల్లో ప్రెస్ మీట్లు పెట్టారు. అంతటితో ఆగకుండా భవిష్యత్తులో మరింత మంది అరెస్టులు ఉంటాయని కూడా పేర్కొంటూ ఒక రాజకీయ నాయకుడిలా వ్యవహరించారు. అధికారిగా కాకుండా అధికార పార్టీకి చెందిన నాయకుడి మాదిరి ఇష్టానుసారంగా మాట్లాడారు. ఎవరైనా విచారణాధికారి విచారణాంశాలను మీడియాకు చెప్పాల్సి వచ్చినా పూర్తి వివరాలు చెప్పరు. కానీ సంజయ్ ఎందుకింతలా తనపరిధి దాటి వ్యవహరించి మరీ ఢిల్లీ వెళ్లి మరీ ప్రెస్ మీట్ పెట్టడమేంటి? సంజయ్ మీడియాతో మాట్లాడిన వివరాలు గమనిస్తే, ఇది ముమ్మాటికీ కేరళ హైకోర్ట్ తీర్పునకు విరుద్ధం. అందువల్ల సీఐడీ చీఫ్ సంజయ్‌పై రాష్ట్ర హైకోర్ట్ కోర్టు ధిక్కరణ నేరం కింద చర్యలు తీసుకోవాలి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గతంలో ఒక సర్క్యులర్ ఇచ్చింది. దానిలో పోలీసు అధికారులు మీడియాను ఉద్దేశించి మాట్లాడేటప్పుడు అత్యుత్సాహం ప్రదర్శించకూడదని, విచారణకు భంగం కలిగేలా మాట్లాడకూడదని, భవిష్యత్‌లో ఏం చేయబోయేది తెలియజేయకూడదని స్పష్టంగా నిబంధనలు ఉన్నాయి. కేంద్రహోం శాఖ మార్గదర్శకాలను సైతం సంజయ్ ఉల్లంఘించారు. సంజయ్ తీరుపై త్వరలోనే డీవోపీటీకి ఫిర్యాదు చేయబోతున్నాం. డీజీపీ.. రాష్ట్రప్రభుత్వం కూడా తక్షణమే ఏసీబీ దాడికి సంబంధించిన వివరాలు బయటపెట్టాలి. మాకు తెలిసిన సమాచారం ప్రకారం సంజయ్‌తో పాటు... మరో అధికారి పోలీస్ ప్రమోషన్లలో తప్పుచేశారని తెలిసింది. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. అవినీతి చేసి తన వెంట అధికారుల్ని కూడా జైలుకు తీసుకెళ్లిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికి ఉందనే విషయాన్ని అధికారులు గ్రహించి చట్టబద్ధంగా, న్యాయంగా వ్యవహరించాలని వర్ల రామయ్య హితవు పలికారు.

# మద్య నిషేధం హామీని తుంగలో తొక్కిన జగన్ రెడ్డి...

తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి: రఫీ

- మహిళల తాళిబొట్లు తెంచుతూ సొంత ఖజానా నింపుకుంటున్న ముఖ్యమంత్రి
- రాష్ట్రంలో మద్యం కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించాలి

అమరావతి చైతన్యరథం: మద్యం దుకాణాల లైసెన్సులు మరో ఏడాది పొడిగిస్తూ జగన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం మహిళల జీవితాలతో చెలగాటమాడటమేనని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. మద్యాన్ని పూర్తిగా నిషేధించాకే ఎన్నికల సమయంలో ఓట్లు అడుగుతానని చెప్పిన వ్యక్తి, ఇప్పుడు నిస్సిగ్గుగా మద్యం అమ్మకాల ద్వారా రూ.92 వేల కోట్లు రాబట్టాడని, దానిలో రూ.41వేల కోట్ల వరకు తన ఖజానాలో జమ చేసుకున్నాడని ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం అమ్మకాల్లో కేవలం నగదు లావాదేవీలకే ప్రాధాన్యత ఇచ్చిన జగన్ రెడ్డి.. నేరుగా వచ్చే నగదులో కొంత సొమ్ముని తాడేపల్లి ప్యాలెస్ కు తరలించాడనేది సుస్పష్టమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, దోపిడీ... రాజ్యాంగానికి విరుద్ధంగా జరిగే కార్యకలాపాలు అన్నీ తెలియాల్సిన వాళ్లకు తెలిసే జరుగుతున్నాయి. మద్యం.. ఇసుక అమ్మకాలు సహా ఇతరత్రా మార్గాల్లో జగన్ రెడ్డి సాగిస్తున్న దోపిడీపై సీఐడీ.. సీబీసీఐడీ విభాగాలు స్పందించవు. కానీ లేని ఇన్నర్ రింగ్ రోడ్ గురించి కట్టుకథలు మాత్రం బాగా అల్లుతాయి. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లో రూపాయి అవినీతి లేక పోయినా పనిగట్టుకొని మరీ చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపించారని రఫీ దుయ్యబట్టారు.

### అమ్మేది కల్తీ మద్యం.. అదీ ఎక్కడా లేని ధరలకు..

మద్యం దుకాణాల కాలపరిమితి పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయంపై ప్రజలకు, మరీ ముఖ్యంగా మహిళలకు ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతాడు? విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న బెల్ట్ షాపులు.. వాక్ ఇన్ స్టోర్లను ఎలా సమర్థించుకుంటాడు? మద్యాన్ని నిషేధిస్తానని చెప్పిన వ్యక్తే.. మద్యం బాండ్లు తాకట్టు పెట్టి మరీ రూ.25వేల కోట్ల రుణం తెచ్చాడు. అమ్మేది కల్తీ మద్యం.. అది కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా అధిక ధరకు అమ్ముతూ మందుబాబుల బలహీనతను సొమ్ముచేసుకుంటూ వారి ప్రాణాలు తీస్తున్న ఈ ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని ఏం చేయాలి? మద్యంపై వచ్చే ఆదాయంతోనే చివరకు అమ్మఒడి వంటి పథకాలు అమలు చేసే దుస్థితికి



ఈ ముఖ్యమంత్రి దిగజారాడు. మాటతప్పను... మడమ తిప్పనని ప్రగల్భాలు పలికే జగన్ రెడ్డి... అతను వీరుడు..శూరుడని ఊదరగొట్టిన రోజా లాంటి మహిళా నేతలు మద్యం దుకాణాల లైసెన్సుల పొడిగింపుపై ఏం సమాధానం చెబుతారు? ఇచ్చిన హామీలు అమలు చేయని రాజకీయ నాయకుల కాలర్ పట్టుకొని నిలదీయాలన్న జగన్ రెడ్డి కాలర్ ఎప్పుడు పట్టుకోవాలో ఆయనే చెప్పాలి. తన అక్రమార్జన కోసం ఈ ముఖ్యమంత్రి.. వైసీపీ నేతలు ఆఖరికి కరోనా సమయంలో కూడా మద్యం విక్రయాలు జరిపారు. మద్యం దుకాణాలు తెరవకుండా మద్యం ఏమైందని ప్రశ్నిస్తే ఎలుకలు మద్యం తాగాయని కట్టుకథలు చెప్పారు. తాను చేస్తున్న అవినీతి..దోపిడీ గురించి ప్రజలకు తెలియదన్నట్టు... టీడీపీ ప్రభుత్వంలో అన్నీ స్కామ్ లు జరిగాయని చెప్పడం.. చంద్రబాబు తప్పు చేశాడనడం ఈ ముఖ్యమంత్రి విషప్రచారానికి నిదర్శనమని రఫీ మండిపడ్డారు.

### మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

జగన్ రెడ్డి అమ్ముతున్న కల్తీ మద్యంలో విషరసాయనాలు ఉన్నాయని ఇప్పటికే పరీక్షల్లో తేలింది. గతంలో జంగారెడ్డిగూడెంలో కల్తీసారా తాగి అమాయకులు చనిపోతే జగన్ రెడ్డి గానీ, అతని ప్రభుత్వం గానీ స్పందించలేదు. రాష్ట్రంలో జరుగుతున్న మద్యం కుంభకోణంపై బీజేపీ రాష్ట్ర శాఖ కోరినట్టే... తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని టీడీపీ కూడా డిమాండ్ చేస్తోంది. మద్యం ఒక్కటే కాదు... ఇసుక, మైనింగ్.. ఇతరత్రా అనేక వ్యవహారాలపై కూడా తెలుగుదేశం పార్టీ సీబీఐ విచారణ డిమాండ్ చేస్తోంది. మాట ఇచ్చి మహిళల్ని వంచించి, చివరకు వాళ్ల తాళిబొట్లు తెంచే నీచస్థితి కి వచ్చిన జగన్ రెడ్డి తక్షణమే తప్పు ఒప్పుకొని రాష్ట్రంలోని మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని సయ్యద్ రఫీ డిమాండ్ చేశారు.

ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై

# వైసీపీ నేతలు.. మంత్రులవి మతిలేని ఆరోపణలే

- రూ.281 కోట్ల ప్రాజెక్ట్‌లో రూ.2 వేలకోట్ల అవినీతి జరిగిందంటున్న వీళ్లకంటే పరమానందయ్య శిష్యులే నయం
- ప్రాజెక్ట్ విధివిధానాల్లో ప్రముఖపాత్ర వహించిన అధికారుల్ని విచారించకుండా... లోకేష్‌ది తప్పని ఎలా చెబుతారు?
- టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేశ్ విమర్శ



[illegible]

**రూ.284కోట్ల ఖర్చుతో పూర్తయిన ప్రాజెక్ట్‌లో రూ.2వేల కోట్ల అవినీతి జరిగిందా?**

[illegible]

**ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ పై ప్రభుత్వం చేస్తున్నవి తప్పుడు ఆరోపణలు కాబట్టే...**

[illegible]

**చంద్రబాబు పేరు చెడగొట్టాలన్న దుష్ట ఆలోచన తప్ప మరేమీ లేదు**

[illegible]

# పరాకాష్టకు జగన్‌రెడ్డి ప్రచార పిచ్చి



- ఆయన బొమ్మతో నాణ్యతలేని ప్యాకెట్లలో అంగన్వాడీ కేంద్రాలకు పాల సరఫరా
- పసిపిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యం తగదు
- అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలి
- తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత డిమాండ్

[illegible]

## చంద్రబాబు అరెస్ట్‌ను తప్పుపట్టిన సినీ నటుడు రవిబాబు

**- 73 ఏళ్ల చంద్రబాబును జైల్లో పెట్టి హింసిస్తున్నారని ఆవేదన**



హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని సినీ నటుడు, దర్శకుడు రవిబాబు తప్పుబట్టారు. ప్రజల సొమ్ము కోసం కక్కుర్తి పడే రకం చంద్రబాబు కాదని అన్నారు. అనుక్షణం ప్రజల కోసం తపన పడే చంద్రబాబును ఆధారాలు లేకుండా అక్రమ కేసులు పెట్టి, జైల్లో ఉంచి ఎందుకు హింసిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. రాజకీయాల్లో ఎత్తులు, పైఎత్తులు వేయడం సహజమేనని... అయితే, 73 ఏళ్ల వయసున్న చంద్రబాబును జైల్లో పెట్టి హింసించడం ఏ రకమైన రాజకీయ ఎత్తుగడో తనను అర్థం కావడం లేదని విమర్శించారు.

అశాశ్వతమైన పవర్ ఉన్న వాళ్లను ఒకటే కోరుతున్నానని... ఏ పవర్ నైతే ఉపయోగించి చంద్రబాబును జైల్లో పెట్టించారో, అదే పవర్ ను ఉపయోగించి ఆయనను వదిలేయాలని విన్నవించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఇష్టం వచ్చినట్టు విచారించుకోవాలని చెప్పారు. చంద్రబాబును వదిలేస్తే మిమ్మల్ని జాలి మనసు, విలువలు ఉన్న వ్యక్తుల్లా చరిత్ర గుర్తుంచుకుంటుందని అన్నారు. మనిషి జీవితంలో ఏదీ శాశ్వతం కాదని రవిబాబు అన్నారు. రాజకీయ నాయకుల పవర్ కానీ, సినిమా వాళ్ల గ్లామర్ కానీ శాశ్వతం కాదని చెప్పారు. ఎన్టీ రామారావు, చంద్రబాబు కుటుంబాలు తమ కుటుంబానికి ఆప్తులని అన్నారు. చంద్రబాబుకు వచ్చిన కష్టాలు త్వరలోనే తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఏ పని చేయాలన్నా వంద యాంగిల్స్‌లో ఆలోచిస్తారని, అందరినీ సంప్రదించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

## నెల్లూరు మోత మోగించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మోత మోగించే కార్యక్రమాన్ని నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు.

### వైద్య వ్యవస్థపై జగన్ రెడ్డి మాటలన్నీ గురువింద నీతులే

## జగనన్న సురక్ష పథకం ప్రచారార్భాటమేనన్న ఎమ్మెల్యే డోలా

అమరావతి చైతన్యరథం: నాలుగేళ్ల పాలనలో వైద్య రంగాన్ని భ్రష్టుపట్టించిన జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష పథకం పేరుతో ప్రచారార్భాటం చేయడం సిగ్గుచేటని కొండెపి టీడీపీ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జ్వరం బిళ్లలకు దిక్కులేదు కానీ ముఖ్యమంత్రి ప్రజలందరికీ ఆరోగ్య సురక్ష కల్పిస్తాడా అని శనివారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే స్వామి ప్రశ్నించారు. జ్వరాలు, డెంగ్యూ, మలేరియాతో ప్రజల ప్రాణాలు పోతుంటే పట్టించుకోకుండా కక్షలు, కార్పణ్యాలతో ప్రత్యర్థులను అన్యాయంగా జైలు పాల్జేస్తున్న జగన్ రెడ్డి ఇంటింటికీ డాక్టర్ ను పంపి ఆరోగ్య భాగ్యం కల్పిస్తాననడం మోసం కాక మరేమిటి? నాడు నేడు కింద ఆరోగ్య విప్లవం తీసుకొస్తానని నాలుగేళ్లుగా పాడిన పాటే పాడుతున్న ముఖ్యమంత్రి ఆచరణలో చేసిందేముంది? నానాటికీ రాష్ట్రంలో వైద్య సేవలు దిగజారిపోతున్నాయి. పేదలకు వైద్యం భారమైపోతోంది. రూ. వెయ్యి దాటిన జబ్బులన్నింటికీ ఆరోగ్యశ్రీ అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఎక్కడా అమలు కావడంలేదు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేవు. ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా పనిచేయక గ్రామీణులకు కనీస వైద్యం అందడంలేదు. అంబులెన్స్‌ల అధ్వాన నిర్వహణలతో పేదల జీవితాలు బలైపోతున్నాయి. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ రెడ్డి రోజుకో డ్రామా ఆడుతున్నాడు. ఫ్యామిలీ డాక్టర్ పేరుతో కొన్నాళ్లు హడావుడి చేశారు. ఇప్పుడేమో జగనన్న సురక్ష అంటున్నారు. ఏం చేశారని ప్రజల వద్దకు వెళ్తారు జగన్ రెడ్డీ? అవినీతితో కుళ్లిపోయి, రాజకీయ కక్షతో రగిలిపోతున్న ముఖ్యమంత్రి, వైసీపీ నేతలకే జగనన్న సురక్ష పథకం చాలా అవసరం. ఈ పథకం కింద వారికే ముందుగా వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే స్వామి ఎద్దేవా చేశారు.



## నేటి నుంచి నాల్గో విడత పవన్ వారాహి యాత్ర: నాదెండ్ల



గుంటూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఏం మేలు జరిగిందని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో మనోహర్ మీడియాతో మాట్లాడుతూ...ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేసేలా పవన్ కళ్యాణ్ జనసేన తరపున వారాహి యాత్ర చేపట్టారు. నాలుగో విడత యాత్ర ఆదివారం నుంచి అవనిగడ్డ వేదికగా ప్రారంభం అవుతుంది. అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన, కైకలూరు నియోజకవర్గాల్లో యాత్ర సాగుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాల నుంచి కూడా ప్రజలు, అభిమానులు యాత్రకు తరలి రావాలి. వారాహి యాత్రకు మద్దతు పలికిన టీడీపీ నేతలకు మా ధన్యవాదాలు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో అలజడి సృష్టించి, ప్రతిపక్షాల గొంతు నొక్కేలా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలల్లో కూడా వైసీపీ నేతల దారుణాలు చూశాం. ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తే.. పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారు. సోషల్ మీడియాలో మన అభిప్రాయాలను చెబుతూ పోస్టు పెట్టినా అరెస్టు చేయిస్తున్నారు. వైసీపీకి వచ్చిన మెజార్టీతో ప్రజలకు మేలు చేయకుండా, కక్ష సాధింపుకు వినియోగించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, తదనంతర పరిణామాలతో చెడు సంకేతాలు వెళ్తున్నాయి.ఏపీలో జరిగే సంఘటనలు ప్రతి ప్రజాస్వామ్య వాదులకు బాధ కలిగిస్తోంది. వచ్చే ఎన్నికలకు తప్పకుండా టీడీపీ, జనసేన కలిసి పనిచేస్తాయి.

భవిష్యత్‌లో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలలో కలిసి కట్టుగా పని చేయాలి. వైసీపి విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం సమష్టిగా పని చేయాలని కోరుతున్నాం. బటన్ నొక్కే కార్యక్రమాలు ఇంట్లో, ఆఫీసులో ఉండి చేయవచ్చు. దీని కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సభల ద్వారా ప్రతిపక్ష నాయకులను విమర్శించడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆంధ్రాకు జగన్ ఎందుకు అవసరం అని పేరు పెట్టారు. మేము అడుగుతున్నాం.. జగన్ వల్ల ఈ రాష్ట్రానికి ఏం మేలు జరిగిందీ, ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలి. గతంలో జగన్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, తన రాజకీయ లబ్ధి కోసం ప్రజల జీవితాలను నాశనం చేశారు. జగన్ ఈ రాష్ట్రానికి అవసరం లేదు అంటూ జనసేన తరపున ప్రచారం చేస్తాం. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ అని ప్రకటించారు.. ఎంతమందికి జాబులిచ్చారో చెప్పాలి. సీపీఎస్ రద్దు చేస్తామని ప్రతి సభలో జగన్ చెప్పారు. ఇప్పుడు సీపీఎస్ కాదు.. జీపీఎస్ ముద్దు అని గొప్పగా చెబుతున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఛార్జీలు ఎనిమిది సార్లు పెంచారని మనోహర్ విమర్శించారు.

గతంలో అద్దెకు ఉన్నవాళ్లు కరెంటు వాడితే... ఇప్పుడు ఉన్న వాళ్లు బిల్లు కట్టాలంట. 9.61లక్షల కోట్లు ఏపీకి నేడు అప్పులు ఉన్నాయి.మరి ఈ డబ్బులు అన్నీ ఎక్కడకు వెళ్లాయో చెప్పాలి. 2.63లక్షల రూపాయలు ప్రజలకు పంపిణీ చేశామని జగన్ ప్రకటించారు. మరి మిగతా డబ్బులు ఎక్కడకు వెళ్లాయి.. రైతులకు ఎందుకు మేలు చేయలేదు. జగనన్న కాలనీల్లో ఎన్ని ఇళ్లు కట్టారో చెప్పాలి.అందుకనే ఏపీకి జగన్ అవసరం లేదని మేము ఘంటాపథంగా చెబుతున్నాం. ఏపీకి రాజధాని అమరావతి అని అందరూ నిర్ణయం చేశారు.. జగన్ ఒకే అన్నారు. ఇక్కడే ఇళ్లు కట్టానని చెప్పిన జగన్.. ఇప్పుడు విశాఖపట్నంకు వెళ్లిపోతా అంటున్నారు. ప్రజలను మధ్య పెట్టేందుకు కొత్త కొత్త నాటకాలు ఆడుతున్నారు. అమరావతిలో రైతులు చేసిన త్యాగాలను జగన్ ఎందుకు గౌరవించలేరు. "వై దస్ నాట్ నీడ్ జగన్" అనే స్లోగన్ ప్రజలకు చేరాలి. పోలవరం నిర్మాణంపై సీఎం, మంత్రులు మాట్లాడరు. 45మీటర్ల పోలవరం ఎత్తును 41.5 మీటర్లకు తగ్గించినా జగన్ సంతకం చేశారు. పోలవరం వంటి పెద్ద ప్రాజెక్టును బొమ్మలాటగా చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతోందని మనోహర్ విమర్శించారు.

## ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండానే చంద్రబాబును జైల్లో పెట్టారు

**కువైట్‌లో తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన**



కువైట్ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును కక్షపూరితంగా వ్యవహరించి అక్రమ కేసులు బనాయించి జైలు పంపారని కువైట్ తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్లేకార్డులు, క్యాండిల్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏపీలో చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని, అక్రమ కేసులు బనాయించి ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా చంద్రబాబును జైల్లో పెట్టించారన్నారు. దీనివల్ల తెలుగుదేశం పార్టీ ఆత్మస్థైర్యం కోల్పోదని, ప్రతీ కార్యకర్త సైనికుడిగా మారి అక్కడి ప్రజల సహకారంతో మళ్లీ చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. చంద్రబాబుకు రెండు రాష్ట్రాల్లో సంపూర్ణ మద్దతు లభిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వాటి నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలుగు మహిళలు స్పష్టం చేశారు.



## ఎన్నారై టీడీపీ, జనసేనల ఆధ్వర్యంలో 'ఛలో ఇండియన్ కాన్సులేట్, శాన్ ఫ్రాన్సిస్కో విజయవంతం

శాన్ ఫ్రాన్సిస్కో (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కి నిరసగా ఇరు తెలుగు రాష్ట్రాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు హోరెత్తుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికాలోని పలు ప్రాంతాల్లో ఎన్నారైలు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. టీడీపీతో జనసేన కూడా పొత్తు పెట్టుకోవడంతో తెలుగు తమ్ముళ్లకు జనసైనికులు కూడా తోడై నిరసనలు మిన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికాలో ఎన్నారై టీడీపీ-జనసేన సంయుక్తంగా 'ఛలో ఇండియన్ కాన్సులేట్, శాన్ ఫ్రాన్సిస్కో' కార్యక్రమాన్ని నిర్వహించాయి. బే ఏరియాలోని ఎన్నారైలు డిప్యూటీ కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా, శాన్ ఫ్రాన్సిస్కోకి మెమోరాండం సమర్పించారు. ఎన్నారైలు సమర్పించిన మెమోరాండంను భారత ప్రభుత్వానికి, హోమ్ మినిస్టర్‌కి పంపుతానని డిప్యూటీ కాన్సుల్ తెలిపారు. ఈ వారం నిరసనల్లో భాగంగా ఎన్నారై టీడీపీ, జనసేన సంయుక్తంగా ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎన్నారై టీడీపీ, ఎన్నారై జనసేన నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. వి స్టాండ్ విత్ సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు.

# మోత మోగిద్దాం

## ఢిల్లీ నుంచి గల్లి వరకు కదిలిన పసుపుసైన్యం







బాబుకు మద్దతుగా గంట మోగిస్తున్న నందమూరి సుహాసిని



హైదరాబాద్‌లో మోతమోగిస్తున్న కార్యకర్తలు



తాడేపల్లిలోని జగన్ కు వినపడేలా మనమరాలితో కలిసి మోత మ్రోగిస్తున్న వర్ల రామయ్య భార్య జయప్రద



విజయనగరంలో శ్రేణులతో కలిసి విజిల్స్ ఊదుతున్న మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు



తిరుపతిలో చంద్రబాబుకు మద్దతుగా విజిల్ వేస్తూ గంట మోగిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



విజిల్ ఊదుతూ, కంచం మోగిస్తూ నిరసన తెలుపుతున్న మహిళలు



శంకుం ఊదుతూ సమరభేరి మోగిస్తున్న గుంటూరుజిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ



డప్పుకొట్టి మద్దతు తెలుపుతున్న మోత్కుపల్లి నరసింహులు



పెనమలూరులో డప్పు కొడుతున్న బోడె ప్రసాద్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు



చంద్రబాబు అక్రమ అరెస్టుని నిరసిస్తూ కంచం మోగిస్తున్న నటుడు మహర్షి రాఘవ



వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామం



డప్పుకొట్టి మద్దతు తెలుపుతున్న మోత్కుపల్లి నరసింహులు

సంపాదకీయం

చైతన్యరథం

# మీకు నీతి, నిజాయితీ, క్యారెక్టర్ కూడానా సజ్జలా?

పంది ఎంత బలిసినా నందికాదని సకల శాఖామంత్రి సజ్జల గుర్తించాలి.అట్లాగే వంద గొడ్లను తిన్న రాబంధు పుణ్యక్షేత్రాలకు పోయినంత మాత్రానా పుణ్యాత్మురాలు అవుతుందా సజ్జలా? కావునా అవినీతి అంటు మీరు ఎన్ని నీతులు చెప్పినా మీరు పవిత్రులు, నీతి మంతులు అయిపోరు. అధికార మదంతో, కండ కావరంతో సజ్జల చంద్రబాబు పై విషం కక్కుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఒక బ్రోకర్ ఉద్యోగం చేస్తూ మహా నాయకుడుగా వెలిగిపోతున్నారు. అవినీతి, అరాచక పాలనపై ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో సహనం కోల్పోయి అసహనంతో ఆధారాలు లేకుండా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై పిచ్చి కూతలు కూస్తూ అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారు. అధికారానికి అంతిమ ఘడియలు సమీపించడాన్ని తట్టుకోలేక చంద్రబాబుపై నోరు పారేసుకోవడం సజ్జల అజ్ఞానానికి, అహంకారానికి నిదర్శనం. చంద్రబాబు ను విమర్శించడానికి అసలు ఈ సజ్జల ఎవ్వరు? ఒక సలహా దారుడిగా ప్రభుత్వం వద్ద జీతం తీసుకొంటున్న ఒక ఉద్యోగి మాత్రమే. ఒక ప్రజా ప్రతినిధి కాదు. ఇతగాడు ఎన్నడూ ప్రజలతో ఎన్నుకోబడలేదు. సాక్షి పేపరు ఆఫీసులో జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న ఈయనను ప్రభుత్వం సలహా దారుడిగా నియమించుకొన్నది. ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాల్సిన సజ్జల ప్రతిదానికి ప్రెస్ మీట్ పెట్టి పెద్ద పోటుగాడిగా చంద్రబాబుపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. సజ్జలకు చంద్రబాబును ప్రశ్నించడానికి ,విమర్శించడానికి ఉన్న అర్హతలేమిటి? ప్రభుత్వం వద్ద జీతం తీసుకొంటు ప్రతిపక్షనాయకుడిని విమర్శించడం ఏమిటి? చంద్రబాబుపై సజ్జల చేస్తున్న విమర్శలు ఆయన యజమాని సంబర పడటానికి పనికి వస్తాయి తప్ప ప్రజలకు పనికిరావు. సలహా దారుడు, సలహా దారుడుగానే ఉండాలి. సజ్జల వంటి కుక్క మూతి పిందెలు సలహాలు ఇవ్వబట్టే ఆంధ్రప్రదేశ్ సర్వ నాశనం అయింది. చంద్రబాబు బూట్లు పాలీష్ వెయ్య దానికి కూడా పనికి రాని సన్నాసులు అందరూ ఆయన పై కాలకూట విషం కక్కు తున్నారు. ముఖ్యమంత్రికి ప్రెస్ మాట్లాడటం చేతకాదు. ఆయనకీ అధికారులు రాసిచ్చిన బూతులు చదవడం కూడా చేతకాదు. ఆయనొక ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి. మంత్రులకు కూడా నోరు తెరిస్తే బూతులు తప్ప వాళ్ళ శాఖగురించి నాలుగు మాటలు మాట్లాడటం చేతకాదు.

మంత్రులు అలంకార ప్రాయంగా,అచేతనంగా మిగిలిపోయి మంత్రులకు విలువలేకుండా చెల్లని కాసులుగా, బానిసలుగా మిగిలిపోయారు. పెత్తనం అంతా సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డే వెలగ పెడుతున్నారు. మంత్రులు జగన్ ఆడమన్నట్లు ఆడే తోలు బొమ్మలుగా, కేతి గాళ్ళుగా మిగిలిపోయారు. ఇటువంటి తోలుబొమ్మల పరిపాలన మునుపెన్నడూ చూడలేదు. సలహాదారుడు మాట్లాడుతుంటే,సీనియర్ మంత్రులు కూడా చేతులు కట్టుకొని బొమ్మల్లా నిలబడి వుంటున్నారు, మంత్రులను, ఉప ముఖ్యమంత్రులను తోలు బొమ్మలను చేసి పేపర్ ఆఫీసులో పని చేసిన గుమస్తాతో పరిపాలన సాగిస్తున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధపాలనకు సమాధి కట్టి గుమస్తాకు పెత్తనం అప్పగించారు .సమస్త పాలనా యంత్రాంగాన్ని సలహా దారుడే శాసిస్తున్నారు. ప్రతి విషయం పై సలహా దారుడు మాట్లాడటం తప్ప ఏనాడూ ముఖ్యమంత్రి ఏ విషయం పైనా మాట్లాడి ఎరుగరు. ముఖ్యమంత్రి కూర్చొని లాప్‌టాప్‌లో మాయ బటన్లు నొక్కడానికి, అబద్ధాల ప్రకటనలతో ప్రజలను మాయ చెయ్యడం తప్ప మరొకటి చేతకాదు. బటన్లు నొక్క దానికి ముఖ్యమంత్రి పదవి అవసరం లేదు. అటెండర్లు కూడా చెయ్యగలరు. జగన్ పరిపాలనకు అంతిమ ఘడియలు సమీపించడాన్ని తట్టుకోలేక అక్కసు, ఆక్రందన, ఆక్రోశం వెళ్లగక్కుతూ తాండవ మాడుతున్నాడు సజ్జల. చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం, చేతకాని పాలనపై వెల్లువెత్తుతున్న ప్రజాగ్రహంతో సహనం కోల్పోయి అసహనంతో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై పిచ్చి కూతలతో చిందులు వేస్తున్నారు, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అడ్డంగా బుక్ అయిన చంద్రబాబు దొంగతనం చేసి సానుభూతికోసం ప్రయత్నిస్తున్నారని, అధికారాన్ని ఉపయోగించి చంద్రబాబు ఇష్టాను సారం దోచుకొన్నారని,టిడిపి అంటే తోడు దొంగల పార్టీ అని ఇలా అనేక ఆరోపణలతో చంద్రబాబుపై, లోకేష్‌పై అక్కసు వెళ్లగక్కారు సజ్జల. అట్లాగే చంద్రబాబు అక్రమ అరెస్టు ను ఖండించిన కమ్యునిస్టులపైనా సజ్జల నోరు పారేసుకున్నారు. కమ్యూనిష్టులు చంద్రబాబుకి అమ్ముడు పోయారని, తాబేదార్ల మాదిరి చంద్రబాబు అడుగులకు మడుగులు వత్తుతున్నారని విమర్శించారు.మరి బిజెపికి లొంగి పోయి వారు ఆడమన్నట్లు ఆడుతున్నవైసిపి, బిజెపి అడుగులకు మడుగులొత్తుతున్న జగన్ పార్టీ ఎన్నికోట్లకు అమ్ముడు పోయిందో ఈ సజ్జల చెప్పగలడా?

రాజకీయ ప్రతీకారంతో అక్రమ కేసులో అన్యాయంగా చంద్రబాబును ఇరికించారు. నేరాన్ని నిరూపించే ఒక్క ఆధారం చూపలేక పొయ్యారు. సిఐడి అన్యాయంగా, అక్రమంగా చంద్రబాబుని అరెస్టు చేసి సైకో మనస్తత్వం మీద దేశమంతా చర్చజరుగుతోంది. ధర్మో రక్షిత రక్షితః అన్న విషయాన్ని ఉద్దేశ పూర్వకంగా ఉరితీశారు. రాష్ట్రంలో సిఐడి పోలీసులు అత్యుత్సాహం చూపించి ముఖ్యమంత్రిని సంతృప్తి పరచడానికి. అక్రమ కేసు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ప్రభుత్వ కల్పిత, ప్రేరేపిత పక్షపాత అన్యాయమైన చంద్రబాబు అరెస్టు అని దానివల్ల నిర్దోషి శిక్ష అనుభవించాల్సి వచ్చిందని ప్రజలందరూ ముక్త కంఠంతో ఖండిస్తున్నారు. దీనివల్ల నేరస్థులు రాజపూజ్యాలు అందుకొంటుంటే, నీతిమంతుడు చంద్రబాబు జైలు పాలు అయ్యారు. చంద్రబాబుపై అక్రమ కేసులుపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్మోసకారి మాయోపాయాలను ప్రజలు ఇప్పటికే గ్రహించి దేశ వ్యాప్తంగా చంద్రబాబుకి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు, ప్రజలు స్వచ్ఛందంగా బయటికి వచ్చి ఉద్యమం చేస్తున్నారు. అన్ని రాజకీయ పక్షాలు చంద్రబాబు అక్రమ అరెస్టును బలంగా ఖండించాయి. ఎటువంటి ఆధారాలు చూపకుండా అధికారాన్ని ఉపయోగించి చంద్రబాబుని అరెస్టు చెసి సజ్జల సునాకానందం పొందుతున్నారు. తాము ఎదో పవిత్రులు,సత్యసంధులు అయినట్లు, చంద్రబాబు అవినీతికి పాల్పడినట్లు ఎగిరెగిరి పడుతున్నారు.ఆరిపొయ్యే దీపానికి వెలుగు ఎక్కువట ఆ చందంగానే సజ్జల కూడా వెలుగుతున్నాడు. తొందర వద్దు మరొక ఆరునెలలు ఆగితే ప్రజలు మీరు ఎక్కడ ఉండాలో నిర్ణయిస్తారు. మిడిసి పడవద్దు, మీ కన్నా మహా నియంతలే కనుమరుగు అయ్యారు సజ్జల. మీరు చంద్రబాబు అవినీతి గురించి మాట్లాడానికి సిగ్గు అనిపించడలేదా? ఎవరన్నా నవ్వుతారన్న ఇంగితం కూడా లేదా సకల శాఖా మంత్రి? ప్రజల్ని ఎదో విధంగా మోసం చెయ్యడమే మీ లక్ష్యం. నిజాయితీ, విలువలు అంటూ సుద్దులు చెబుతున్న సజ్జల ప్రజల తరపున అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

ప్రజాస్వామ్యాన్ని,పాలన వ్యవస్థను విధ్వంసం చేసి దాదాపు లక్షకోట్ల ప్రజాధనం దోపిడీ చేసి 16 నెలలు జైలుకి వెళ్లి దాదాపు 17 చార్జిషీట్లలో ఏ1 ముద్దాయిగా వుండటం, అన్నిటిలో 420కేసులు నమోదు చెయ్యడం, ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లాల్సి రావడం 2,500 కోట్ల కు పైగా ఆస్తులు జప్తు చేయడం ఇవన్నీ మీ నిజాయితీకి నిదర్శనమా సజ్జలా? అధికారం అండ తో అడ్డగోలుగా నిబంధనలు మార్చి సొంత సంస్థల్లోకి నిధులు మళ్లించారని, రూ.43 వేలకోట్ల ప్రజాధనం అవినీతి జరిగిందని సీబీఐ ప్రాథమికంగా నిర్ధారించడం, ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని సుప్రీంకోర్టు న్యాయవాదులు ప్రశ్నించడం, నా సర్వీసులో ఇన్ని కోణాలున్న కేసును చూడలేదని సీబీఐ డైరెక్టర్ వ్యాఖ్యానించడం మీ నిజాయితీ క్యారెక్టర్, క్రెడిబులిటీ నా సజ్జలా? అవినీతి డబ్బుతో రూ.1250 కోట్లతో పత్రిక,టీవిలతో మీడియా సామ్రాజ్యం నిర్మించి నిత్యం అబద్దాలు ప్రచారం చేసి తానూ నిజాయితీ పరుడను అని, జనోద్ధారకుడిని అని ప్రజల కళ్ళు కప్పి అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను, ప్రతిపక్షాలను ఏ కీలుకాలు విరిచెయ్యడం, రాష్ట్ర ప్రయోజనాలు కాలరాస్తూ,అరాచక పాలన చేయ్యడం మీ నిజాయితీ క్యారెక్టర్,క్రెడిబులిటీ నా సజ్జలా? సొంత బాబాయి వివేకానంద రెడ్డిని గొడ్డలి వేటుతో హత్య చెయ్యడం, శవానికి కుట్లువేసి గుండె పోటుగా నమ్మించాలని చూడటం. తర్వాత స్వరం మార్చి చంద్రబాబే వివేకాను హత్య చేయించారని ప్రచారం చెయ్యడం, సొంత సాక్షి పేపర్‌లో నారా సుర రక్త చరిత్ర అంటూ చంద్రబాబుపై తప్పుడు కథనం రాయడం. ప్రతిపక్షంలో ఉండగా సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేసి కోర్టును ఆశ్రయించడం, అధికారంలోకి వచ్చాక సీబీఐ విచారణ అవసరం లేదని కేస్ వాపస్ తీసుకొవడం. వివేకానందరెడ్డి హత్యద్వారా కూడా రాజకీయ లబ్ది పొందడం, వివేకానందరెడ్డిపై గొడ్డలి వేటు వేసిన నేరగాళ్ళను కాపాడటం మీ నిజాయితీ, క్యారెక్టర్, క్రెడిబులిటీ నా సజ్జలా?

ఎన్నికలు ముందు రాజధానిని మార్చను, రాజధాని అమరావతిలోనే ఉంటుందని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం,అసెంబ్లీ సాక్షిగా విజయవాడ, గుంటూరు మధ్య కేపిటల్ సిటీని ఏర్పాటు చేయడాన్ని ఆహ్వానిస్తున్నాను, క్యాపిటల్ సిటీని మీరు ఎక్కడైనా పెట్టండి అలా పెట్టె చోట కనీసం 30 వేల ఎకరాలు ఉండాలి అనడం, నేను ఇక్కడే ఇల్లు కట్టుకున్నాను రాజధాని ఇక్కడే ఉంటుందని రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక మాట మార్చి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలు చేయడానికి పూనుకొని 33 వేల ఎకరాలు భూములు ఇచ్చిన 29 వేల మంది రైతులను మోసం చేయడం మీకున్న నిజాయితీ, క్యారెక్టర్, క్రెడిబులిటీ నా సజ్జలా? ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజాభ్యుదయానికి ఉపయోగించకుండా రాజకీయ ప్రయోజనాలకు, వేధింపులకు, సాధింపులకు, కక్ష సాధించడానికి ఉపయోగించడం మీ నిజాయితీ నా సజ్జలా? అధికారంలోకి వస్తే అంచెలంచెలు గా మద్య నిషేధం విధిస్తానని, మద్యనిషేధం అమలు చేసి అక్కా చెల్లెళ్ల కన్నీళ్లు తుడుస్తానని, మద్యాన్ని 5 స్టార్ హోటల్స్‌కే పరిమితం చేస్తానని బులిపించి అధికారంలోకి వచ్చిన జగన్ ఆదాయం కొరకు నకిలీ మద్యాన్ని ఏరులై పారిస్తూ మద్యం ఆదాయాన్ని రూ.25 కోట్ల పెంచడం. పైగా బేవరేజెస్ బాండ్లు తనఖా పెట్టి రూ.25వేల కోట్ల రుణ సమీకరణ చెయ్యడం మీ నిజాయితీ క్యారెక్టర్ నా సజ్జలా ? వారం రోజుల్లో సి.పీ.ఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చాక సి.పి.ఎస్ అవగాహన లేక హామీ ఇచ్చానని మాట మార్చి జీపీఎస్‌ను అమలులోకి తెచ్చి ఉద్యోగులను దగా చేయ్యడం మీ నిజాయితీ నా సజ్జలా? తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడాల్సిన వనరులతో హవాలా నడిపి లెక్కలేనన్ని బినామీ కంపెనీలతో చట్టం కళ్ళు గప్పి నేరపూరిత కుట్రలకు పాల్పడి నీతిని,నిజాయితీని పాతాళంలో పాతరేసిన జగన్ రెడ్డి ముఠా రాజకీయ డ్రామాలతో రక్తి కట్టిస్తున్నారు. కావునా సజ్జల ఎన్ని నీతులు చెప్పినా పంది నంది కాలేదని సజ్జల గుర్తించాలి.

## మోతమోగింది నిరసస కార్యక్రమంపై గుంటూరులో కేసు నమోదు

**- 500 మంది పేర్లను ఎఫ్ఐఆర్ లో చేర్చిన పోలీసులు**



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం సాయంత్రం గుంటూరులో నిర్వహించిన మోతమోగిద్దాం నిరసన కార్యక్రమంలో భాగంగా దాదాపు 10 వేల మంది మహిళలతో టీడీపీ శ్రేణులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అనుమతి లేదంటూ నగరంలోని పట్టాభిపురం పోలీసులు 41 నోటీసులు జారీ చేశారు. గుంటూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పొదిలి వాసుపై ఏ22గా కేసు నమోదు చేసిన పోలీసులు... సుమారు 500 మంది పేర్లను ఎఫ్ ఐఆర్ లో చేర్చడం గమనర్హం. శాంతియుత నిరసనను ప్రభుత్వం అక్రమ కేసులతో అడ్డుకోవాలని చూడటం దారుణమని పొదిలి వాసు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చంద్రబాబుది సిల్క్ డెవలప్మెంట్.. జగన్ ది కిల్ డెవలప్మెంట్...

**- సింగపూర్ ఫోరం ఆధ్వర్యంలో తెలుగు ఎన్ఆర్ఐ మహిళ ఆందోళన**

**- చంద్రబాబు వల్లే తాము ఈస్థాయి ఉన్నామని వెల్లడి**

సింగపూర్ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసిస్తూ తెలుగుదేశం సింగపూర్ ఫోరం ఆధ్వర్యంలో తెలుగు మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వర్చ్యువల్ గా తెలంగాణ అధికార ప్రతినిధి శ్రీమతి తిరునగరి జ్యోత్స్న, చింతమనేని నవ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు వల్లే తాము ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామని, అభివృద్ధి ప్రధాత అయిన చంద్రబాబుపై ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఆయనకు మా మద్దతు తెలిపేందుకే ఇక్కడికి వచ్చామని అన్నారు. లక్ష కోట్లు దోచిన దొంగ పది సంవత్సరాలుగా బెయిలుపై బయట తిరుగుతూ ఉంటే.. లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చిన చంద్రబాబుని అక్రమంగా జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సిల్క్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ఎంతో మంది యువత శిక్షణ కేంద్రాలలో శిక్షణ పోంది మంచి ఉద్యోగాలు పొందారని, చంద్రబాబు హయాంలో ఏర్పాటు



చేసిన సిల్క్ సెంటర్లు ఇప్పటికి కొనసాగుతున్నాయని అన్నారు. వాస్తవాలు కళ్లముందు కనబడుతుంటే అవినీతి జరిగిందని అధికార పార్టీ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుది స్కిల్ డవలప్మెంట్ అని జగన్ ది కిల్ డవలప్మెంట్ అంటూ మండిపడ్డారు. విదేశాల్లో మమ్మల్ని మీ రాజధాని ఏది అని ప్రశ్నిస్తే సమధానం చెప్పలేని స్థితికి రాష్ట ప్రతిష్టను దిగజార్చరని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బాబుతో మేము అని ప్లకార్డులు ప్రదర్శించి వారి సంఘీభావం తెలిపారు. అనంతరం "మోత మోగ్గిద్దాం" కార్యక్రమంలో భాగంగా బాబుతో మేము అంటూ ఈలలు ఊది మోత మోగించారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వందమందికి పైగా మహిళలు పాల్గోన్నారు.

# కోనసీమ అభివృద్ధి ప్రదాత బాలయోగి

అయన పేరు చెబితే అభివృద్ధి గుర్తుకు వస్తుంది. అయన కురిపించే ఆప్యాయత గుర్తుకు వస్తుంది. కోనసీమ ప్రాంత ప్రగతి కోసం ఆయన పడ్డ తపన మన కళ్ళ ముందు కదలాడుతుంది. జాతీయ రహదారులతో నేడు కోనసీమ జాతీయ స్రవంతిలో కొనసాగిందంటే అది ఆయన కృషి ఫలితమే. కోనసీమ రైల్వే ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయంటే ఆయన నాడు వేసిన పునాది వల్లే. దీవుల సముదాయం కోనసీమలో రహదారి వంతెనల నిర్మాణంతో మారుమూల పల్లెలకు సైతం రవాణా సదుపాయం అందుబాటులోకి వచ్చిందంటే ఆయన పుణ్యమే. ఒక పక్క సముద్రం.. నలువైపులా గోదావరి పాయలు, ఉప్పుటేరులతో త్రాగునీటికి అవస్థలు పడే కోనసీమ వాసులు నేడు రక్షిత మంచినీటి పథకాలతో సురక్షిత నీటిని తాగగలుగుతున్నారంటే అది ఆయన చలవే. అయన మిత్రులు, సన్నిహితులే కాదు కోనసీమ ప్రజలంతా ఆయనను నిత్యం స్మరించుకుంటూనే ఉంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే కోనసీమ గుండె చప్పుడు ఆయన. ఆయనే గంటి మోహన చంద్ర బాలయోగి.

కాకినాడ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన బాలయోగి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గా, అమలాపురం ఎంపీగా, ముమ్మిడివరం ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రిగా, లోక్‌సభ స్పీకర్ గా దశాబ్దంన్నర కాలంలోనే అంచెలంచెలుగా ఎదిగారు. మరిన్ని ఉన్నత శిఖరాలను అయన అధిరోహిస్తారని ప్రజలంతా అకాంక్షిస్తున్న తరుణంలో అనూహ్యంగా హెలికాప్టర్ ప్రమాదంలో తనువు చాలించారు. ఆయన భౌతికంగా ప్రజలకు దూరమై రెండు దశాబ్దాలైనా ఇక్కడి ప్రజల గుండెల్లో మాత్రం ఆయన చిరంజీవిగా కొలువయ్యారు. అక్టోబర్ 1వ తేదీన స్వర్గీయ బాలయోగి 72వ జయంతి సందర్భంగా 'చైతన్యరథం' అందిస్తున్న ప్రత్యేక కథనం.

1951, అక్టోబరు 1వ తేదీన అప్పటి తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం తాలూకా ఎదుర్లంక గ్రామంలో గంటి యెదురుగన్నయ్య, సత్యమ్మ దంపతులకు ఒక దళిత రైతు కుటుంబంలో బాలయోగి జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం ఎదుర్లంక, ఉన్నత విద్యాభ్యాసం అంబాజీపేట, కాకినాడలలో పూర్తి చేసుకున్న ఆయన ఆంధ్రా యూనివర్సిటీ నుండి ఎం.ఏ, ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల నుండి లా డిగ్రీలతో పట్టభద్రుడయ్యారు. కాకినాడలో ప్రముఖ న్యాయవాది గోపాలస్వామి శెట్టియార్ వద్ద జూనియర్ న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. గోపాలస్వామి శెట్టియార్ ప్రముఖ పారిశ్రామికవేత్త ఎస్ఆర్ఎంటి చౌదరికి న్యాయ సలహాదారుగా వ్యవహరిస్తుండడంతో అయన ద్వారా బాలయోగికి చౌదరితో సాన్నిహిత్యం ఏర్పడింది. అదే తెలుగుదేశం పార్టీతో అనుబంధానికి దారి తీసింది.


- నేడు 72వ జయంతి -

1982 ఏప్రిల్ 16న బాలయోగి విజయకుమారిని వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. కాకినాడలో న్యాయవాద వృత్తిలో కొనసాగుతూనే తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేసే వారు. ఎస్ఆర్ఎంటి చౌదరి ప్రోత్సాహంతో 1985లో బాలయోగి కాకినాడ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ బాధ్యతలు చేపట్టారు. 1987లో జిల్లా పరిషత్ చైర్మన్ పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. తూర్పుగోదావరి జిల్లా పరిషత్ షెడ్యూల్ట్ కులాలకు రిజర్వుడు కావడంతో అప్పటి మంత్రి యనమల రామకృష్ణుడు, పారిశ్రామికవేత్త ఎస్ఆర్ఎంటి చౌదరి సహకారంతో బాలయోగి టిడిపి అభ్యర్థిగా ఎంపికయ్యారు. జిల్లా అంతా విస్తృతంగా పర్యటించి ప్రజలను ఆకర్షించడంతో బాలయోగి భారీ మెజారిటీతో తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఎన్నికయ్యారు. అయన హయాంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా పరిషత్ నిధులతో గ్రామీణ రహదారుల అభివృద్ధికి, త్రాగునీటి వసతుల కల్పనకు బాలయోగి కృషి చేశారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ తనకు రాజకీయ జన్మనిచ్చిన తెలుగుదేశం పార్టీ పటిష్టతకు సైతం బాలయోగి ఎంతో కృషి చేశారు. 1989లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తరుణంలో బాలయోగి జిల్లా పరిషత్ చైర్మన్ పదవిలో ఉండడంతో అటు ప్రజా ప్రతినిధిగా, ఇటు పార్టీ నాయకునిగా క్రియాశీలకంగా పని చేస్తూ టిడిపి కేడర్ కు పెద్దదిక్కుగా నిలిచారు. జడ్పీ చైర్మన్ గా బాలయోగి మూడేళ్ల పదవీకాలం పూర్తయ్యే సరికి 1991లో లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు రావడంతో టిడిపి అధినేత ఎన్టీఆర్ ఆదేశాల మేరకు అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా బరిలోకి దిగిన బాలయోగి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఐదేళ్ల పాటు ఎంపీగా కోనసీమ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కోనసీమలో భారీ ఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తున్న చమురు, సహజ వాయువుల సంస్థ ఒ.ఎన్.జి.సి వల్ల ఈ ప్రాంతానికి జరుగుతున్న నష్టంపై డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు ఆధ్వర్యంలో కోనసీమ అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. ఫలితంగా ఒ.ఎన్.జి.సి సామాజిక అభివృద్ధి నిధులను పెద్ద ఎత్తున సాధించి కోనసీమలో రహదారుల అభివృద్ధికి, మారుమూల ప్రాంతాలలో కాలువలు, వాగులు, గోదావరి పాయలపై వంతెనల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు కూడా బాలయోగి పెద్ద ఎత్తున కృషి చేశారు. 1994 అసెంబ్లీ ఎన్నికలలో తూర్పుగోదావరి జిల్లాలో టిడిపి అభ్యర్థుల విజయానికి బాలయోగి చురుకైన పాత్ర పోషించారు. 1995 ఆగస్టు సంక్షోభంలో చంద్రబాబు నాయుడు పక్షాన నిలిచి టిడిపిలో కీలక నాయకుడిగా ఎదిగారు. అయితే 1996 లోక్‌సభ ఎన్నికలలో బాలయోగి అమలాపురం నుండి అనూహ్య ఓటమిని చవిచూశారు. కొద్ది రోజులకే ముమ్మిడివరం ఎమ్మెల్యే బత్తిన సుబ్బారావు ఆకస్మిక మరణంతో ఉప ఎన్నిక రావడం, ఆ ఉప ఎన్నికలో ముమ్మిడివరం ఎమ్మెల్యేగా టిడిపి తరపున బాలయోగి పోటీ చేసి గెలవడం, ఆ వెంటనే చంద్రబాబు మంత్రివర్గంలో బాలయోగికి ఉన్నత విద్యాశాఖ మంత్రిగా అవకాశం లభించడం చకచకా జరిగిపోయాయి.

1996 నుండి ముమ్మిడివరం ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పదవిలో ఉండగానే లోక్‌సభకు 1998లో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. బాలయోగి అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగి విజయం సాధించారు. కేంద్రంలో బిజెపి సారథ్యంలో ఎబి వాజపేయ్ ప్రధానిగా ఎన్.డి.ఎ మైనారిటీ ప్రభుత్వం ఏర్పడడం, ఆ ప్రభుత్వానికి టిడిపి బయటి నుండి మద్దతునిస్తూ లోక్‌సభ స్పీకర్ పదవి జిఎంసి బాలయోగికి కట్టబెట్టింది. 1998 మార్చి 24వ తేదీన 12వ లోక్‌సభకు స్పీకర్ గా బాలయోగి ఎన్నికయ్యారు. దేశంలోనే లోక్‌సభ స్పీకర్ పదవి చేపట్టిన తొలి దళితనేతగా బాలయోగి గుర్తింపు పొందారు. 13 నెలలకే వాజపాయ్ ప్రభుత్వం కూలిపోవడంతో 1999లో మళ్ళీ లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో కూడా బాలయోగి అమలాపురం ఎంపీగా గెలుపొంది 13వ లోక్‌సభకు స్పీకర్ గా ఎన్నికయ్యారు. నాలుగేళ్ల పాటు లోక్‌సభ స్పీకర్ హోదాలో దేశ అత్యున్నత పదవిలో ఉండడంతో కోనసీమ అభివృద్ధికి నిధుల సాధనలో బాలయోగి దూకుడుగా వ్యవహరించారు. ఈ సమయంలోనే ఐదవ నెంబర్ జాతీయ రహదారి దారి మళ్ళకుండా రావులపాలెం మీదుగా కొనసాగేలా బాలయోగి కృషి చేశారు. ఫలితంగా గోపాలపురం- సిద్ధాంతం మధ్య గోదావరి వశిష్ట శాఖ పైన, రావులపాలెం- జొన్నాడ మధ్య గోదావరి గౌతమి శాఖ పైన అదనపు రహదారి వంతెనల నిర్మాణం జరిగింది. దిండి- చించినాడల మధ్య గోదావరి వశిష్ట నదిపై బ్రిడ్జి నిర్మాణానికి, యానాం- ఎదుర్లంక మధ్య గోదావరి గౌతమి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి బాలయోగి కృషి మరువలేనిది. తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడి నుండి కృష్ణా జిల్లా పామర్రు వరకూ జాతీయ రహదారి114ను బాలయోగి సాధించడంతో ఆ మేరకు తొలుత రెండు వరుసల రహదారి, ఇప్పుడు నాలుగు వరుసల రహదారి అభివృద్ధి జరుగుతోంది. ఈ జాతీయ రహదారిలో భాగంగానే పాశర్లపూడి- బోడసకుర్రు మధ్య గోదావరి వైనతేయ నదిపై రహదారి వంతెన నిర్మాణం జరిగింది. కోనసీమలోని వివిధ లంక గ్రామాలకు గోదావరి నదిపాయలు, ఉప్పుటేరులపై బ్రిడ్జిల నిర్మాణానికి వందల కోట్ల నిధులను బాలయోగి సాధించారు. కోనసీమకు రైల్వే సౌకర్యం అందుబాటులో తేవాలనే లక్ష్యంతో కాకినాడ- కోటిపల్లి మధ్య రెండో ప్రపంచ యుద్ధ కాలంలో తొలగించిన రైల్వేలైన్ పునర్నిర్మింపజేశారు. వాజపాయ్ ప్రభుత్వంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి మమతా బెనర్జీ హయాంలో 2001లో కోనసీమ రైల్వే ప్రాజెక్టుకు అమలాపురంలో శంకుస్థాపన చేయించారు. ఆ ప్రాజెక్టులో భాగంగా కోటిపల్లి- ముక్తేశ్వరం, పాశర్లపూడి- బోడసకుర్రు, దిండి- చించినాడల మధ్య గోదావరి శాఖలు వశిష్ట, వైనతేయ, గౌతమి నదులపై రైల్వే వంతెనల నిర్మాణం ప్రస్తుతం జరుగుతోంది. యుపిఎ ప్రభుత్వ హయాంలో దశాబ్ద కాలం పాటు కోనసీమ రైల్వే ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదు. 2014లో తిరిగి ఎన్.డి.ఎ అధికారంలోకి రావడం, తెలుగుదేశం పార్టీ ఎన్.డి.ఎ కూటమిలో భాగస్వామి కావడంతో రైల్వే ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. అయితే 2019లో రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావడం, కోనసీమ రైల్వే ప్రాజెక్టుకు రాష్ట్ర వాటా నిధులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయి స్వర్గీయ బాలయోగి ఆశయ సాధన ఆలస్యమవుతోంది. 2002 మార్చి 3వ తేదీన కృష్ణా జిల్లా కైకలూరు సమీపంలోని కొవ్వాదలంక వద్ద బాలయోగి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కూలిపోవడంతో ఆయన మరణించారు. ఆయన మరణంతో కోనసీమ అభివృద్ధి అర్థాంతరంగా నిలిచిపోయింది. ఆయన ఆశయాల సాధన అంతంత మాత్రంగా ముందుకు సాగుతోంది. స్వర్గీయ బాలయోగి జయంతిని అమలాపురంలో అక్టోబర్ 1వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి గంటి హరీష్ బాలయోగి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోనసీమ నలుమూలల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్వర్గీయ బాలయోగి అభిమానులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

**బోళ్ళ సతీష్ బాబు,**
టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్



హాంకాంగ్‌లో నివసిస్తున్న తెలుగు ప్రవాస భారతీయులు తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలుపుతూ నిరసనలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి పాటు పడిన ఒక మహానేత పట్ల నేడు ఆంధ్ర రాష్ట్రంలో కక్షా రాజకీయాలు జరపటం బాధాకరంగా ఉందని వాపోయారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి వల్లనే మధ్య తరగతి యువత నేడు దేశవిదేశాలకేగి ఉన్నత స్థాయికి చేరుకోగలిగారని వివరించారు.



జర్మనీలోని హాంబర్గ్ నగరంలో ప్రవాసాంధ్రులు ఏకమై చంద్రబాబుగారి అక్రమ అరెస్టుని ఖండిస్తూ నిరసన తెలియచేసారు. ఈ సందర్భంలో నారా లోకేష్ మరియు నారా బ్రాహ్మని ఇచ్చిన పిలుపు మేరకు మ్రోత మోగిద్దాం కార్యక్రమాన్నీ కూడా చప్పట్లు కొట్టి నిర్వహించారు. అంతే కాకుండా జర్మనీలోని వివిధ నగరాల్లో ఉన్న ఎన్ ఆర్ ఐ లు తమ తమ ఇళ్ల నిండి మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కక్షపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా సామూహిక నిరసన దీక్షలు : బొండా

- సింగ్‌నగర్‌లో బొండా పిలుపు మేరకు కళ్ళకు గంతలు కట్టుకుని, చేతులకు సంకెళ్ళు వేసుకొని వినూత్న నిరసన
- దేశ, రాష్ట్ర చరిత్రలో 40వేల కోట్లు అక్రమ సంపాదన కలిగిన ప్రస్తుత సీఎం స్వేచ్ఛగా తిరుగుతున్నాడు
- మంచి ముందు చెడు ఓటమి పాలవ్వడం ఖాయం




విజయవాడ (చైతన్యరథం) : సింగ్ నగర్‌లోని టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బొండా ఉమామహేశ్వరరావు పిలుపు మేరకు గౌడ సంఘం ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష నిర్వ హించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర హాజరయ్యి వినూత్నంగా కళ్ళకు నల్ల రిబ్బన్‌లతో గంతలు కట్టుకుని, చేతులకు సంకెళ్లతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ.. మొన్న బాపట్లలో అక్కని ఏడిపించవద్దని చెప్పిన టెన్త్ క్లాస్ చదువుతున్న అమర్నాథ్ గౌడ్ అనే కుర్రాడిని వైసీపీకి చెందిన గూండాలు నోట్లో గుడ్డలు కుక్కి పెట్రోల్ పోసి తగలబెడితే ఇంతవరకు చర్యలు లేవని, ఈరోజు రాష్ట్రంలో అనేకమంది బీసీలు హత్యలకు గురి అయితే చర్యలు లేవని, దానిమీద వాళ్లు లోకేష్ పాదయాత్రలో వచ్చి వారికి జరిగిన అన్యాయాన్ని లోకేష్‌కి చెప్పి ఉంటే వారిని పేటియం బ్యాచ్ అని అనడం, మీరు చేసిన తప్పును ఎత్తి చూపించే వారి మీద అవినీతిని వెలికి తీసే పత్రికల మీద నాయకుల మీద రాజకీయ పార్టీల మీద కక్ష సాధింపు చర్యలు రాష్ట్రంలో ఏథేచ్ఛగా కొనసాగుతున్నాయని, రాష్ట్ర, దేశ చరిత్రలో 40 వేల కోట్ల అక్రమ సంపాదన కలిగిన ప్రస్తుత ముఖ్యమంత్రి 10 సంవత్సరాలైనా స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. న్యాయవ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఒక్కసారి గమనించాలన్నారు. క్యాడర్‌కు కష్టం వస్తే కార్యకర్తలు 100 రెట్లు ఎక్కువగా పని చేస్తారు. టీడీపీ క్యాడర్ను భయపెడితే కార్యకర్తలు భయపడతారని అనుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.

మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో పెరుగుతున్న మద్దతు చూసి జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టాడని, ఈ జగన్మోహన్ రెడ్డి ఎన్ని అక్రమ కేసులు పెట్టిన మా నాయకుడు కడిగిన ముత్యం వలే బయటకు వస్తారని, చరిత్రలో ఎప్పుడు మంచి ముందు చెడు ఓటమి తప్ప దని, తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో నుంచి పుట్టిందని, దానిని లేకుండా చేయడం ఎవరి తరం కాదని, వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన కేసు సరైనది కాదని, ఆయన తెలుగువారికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చి పెట్టారని అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఆయన అరెస్టు పట్ల నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న 42 స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లను విజిట్ చేసి వాటి ద్వారా ట్రైనింగ్ జరిగిందా లేదా తెలుసుకోమంటే ఒక్క అధికారి, ఒక్క వైసీపీ నాయకుడు కూడా పట్టించుకోవడంలేదని అని..సీమెన్స్ కంపెనీ, డిజైన్ టెక్ ఖర్చు పెట్టిన ప్రతి పైసా యువత శిక్షణకే వినియోగించబడిందని, ఆంధ్ర రాష్ట్ర యువత అభివృద్ధికి చంద్రబాబు పాటుపడ్డారని, వారికి అండగా నిలవాలని ఆయన చేసిన ప్రయత్నానికి అన్యాయంగా ఎటువంటి అవినీతి లేనిదాంట్లో అవినీతిపరుడిగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారని అని.. ఒకపక్కన ఈ రాష్ట్రంలో యువతని విద్యార్థులను సర్వనాశనం చేసి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టినటువంటి జగన్మోహన్ రెడ్డి మహిళల మీద జరుగుతున్నటువంటి అరాచకాలు, అకృత్యాలు, అత్యాచారాలు దాడులను కూడా నివారించలేనటువంటి పరిస్థితులు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొన్నాయని, ఇప్పటికే ఒక పక్కన మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, అన్ని మాఫియాలు కూడా తయారయ్యి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తునటువంటి నేపథ్యంలో ఈ ప్రభుత్వానికి చెంపపెట్టుగా తిరిగి మరల తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని తెలియజేశారు. జగన్ అవినీతి పరుడు కాబట్టి చంద్రబాబునాయుడును కూడా అవినీతిపరుడిగా చూపించాలనే దుర్బుద్ధి తప్ప మరొకటి కాదని, కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటికి వస్తారని బొండా ఉమ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, లుక్కసాయిరాం గౌడ్, పిరియ సోమేశ్వరరావు, అమర్నాథ్ గౌడ్, పలగాని శివ,తిరుపతి గౌడ్,ఎరుబోతు రమణారావు,ఇమ్మడి రాము,లబ్బా వైకుంఠం, సింగం వెంకన్న,దాసరి ఉదయశ్రీ,శాంతి ఈశ్వరి,వల్లూరి మధు,వేణు,విజయ్ సెంకర్, గీత, మల్లేశ్వరరావు, లబ్బా దుర్గ తదితరులు పాల్గొన్నారు...

# చంద్రబాబుకు ప్రజా మద్దతుతో పాటు దేవుని ఆశీస్సులున్నాయి

- ఆయన కోసం అన్ని వర్గాల వారు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు
- పెనుకొండ బాబాయ్య దర్గాలో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రార్థనలు

రాప్తాడు (చైతన్యరథం) : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ప్రజా మద్దతుతో పాటు దేవుని ఆశీస్సులు కూడా ఉన్నాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు చంద్రబాబు కోసం పెనుకొండ బాబయ్య దర్గా వరకు పాదయాత్ర చేపట్టారు. 26 కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర బాబాయ్య దర్గా వద్దకు చేరుకోగానే ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి కే పార్థసారథి, మాజీ మంత్రి పరిటాల సునీత నాయకులకు మద్దతు తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం కోసం అలాగే ఆయన కేసుల నుంచి బయట పడాలంటూ బాబాయ్య దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాదయాత్ర చేపట్టిన నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు తర్వాత అన్ని వర్గాల వారు తీవ్రంగా స్పందిస్తున్నారని ఆయనకు రోజురోజుకు మద్దతు పెరుగుతోందన్నారు. మరోవైపు దైవ సంకల్పం కోసం



ఇలా పాదయాత్రలు, ప్రత్యేక పూజలు, యాగాలు, ప్రార్థనలు చేస్తున్నారని.. దేవుని ఆశీస్సులు కూడా ఆయనకు మెండుగా ఉంటాయన్నారు. అక్రమ కేసులతో ఆయన్ని జైలు పాలు చేసిన వారికి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. చంద్రబాబు కేసుల నుంచి త్వరలోనే బయటికి వస్తారని ఆ తర్వాత కుట్ర దారుల కథ చూస్తారన్నారు. అప్పటివరకు టీడీపీ నాయకులు శ్రేణులు తమ పోరాటాన్ని ఎక్కడా ఆపకూడదని ఆమె సూచించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఆడపిల్లలకు రక్షణ లేదు



- గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని, చిత్తూరు జిల్లాలో ఇంటర్ విద్యార్థి భవ్య శ్రీ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర డిమాండ్ చేశారు. శనివారం గుంటూరు లాడ్జి సెంటర్లో గుంటూరు బీసీ సెల్ మరియు వడ్డెర సాధికార సమితి సభ్యులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... చిత్తూరు జిల్లా పెనమలూరు మండలం పరిధిలో వడ్డెర కులానికి చెందిన భవ్యశ్రీని అత్యాచారం చేసి బావిలో పడేసిన ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురి చేసిందని తక్షణమే నిందితులను శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత, బీసీ అమ్మాయిలకు ఎక్కడా కూడా భద్రత లేదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశా చట్టం ఎక్కడ పనిచేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలో గంజాయి బ్యాచ్ ఒక మహిళను అత్యాచారం చేస్తే వారి మీద చర్యలు లేవు.

అదే మాదిరిగా మొన్న రేపల్లె నియోజకవర్గం చెందిన ఒక విద్యార్థి ని వైసీపీ నేతలు దారుణంగా పెట్రోల్ పోసి చంపేస్తే చర్యలు తీసుకోకపోవటంతోనే ఈ రోజు మహిళలు మృగాల చేతిలో హత్యగా వింపబడుతున్నారని కోవెలమూడి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మల్లే ఈ శ్వరరావు, బత్తుల జాన్ సైదా, చంద్రగిరి బాబు,గాలం వెంకటేశ్వర్లు, తెల్లగొర్ల అప్పారావు, చంటేటి బాబు, ఓర్పు శీను, వేముల శీను, మణి కుమారి, గంటా మౌళిక, లాం నవమి, పేరం అనిత,బుజ్జి,వకుళ దేవి,లంకా మాధవి, గద్దె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో బాబుతో నేను రిలే నిరాహార దీక్షలు



గుంతకల్లు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గుంతకల్లు పట్టణం నందు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ 18వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వారు గుత్తి మండలం టీడీపీ యాదవ్ సంఘం నాయకులు శ్రీనివాస్ యాదవ్, మోహన్ దాస్, నరసింహులు, లక్ష్మణరావు, లక్ష్మి రంగయ్య,కిష్టప్ప, జె పి వెంకట రాముడు,వి సుధాకర్, రమేష్, పెద్ద శ్రీరాములు, శివశంకర్, నారాయణరెడ్డి, నాగరాజు సాంబశివుడు, తిరుపాల్ యాదవ్, పెద్దయ్య, మోహన్, నారాయణ స్వామి,లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, దామోదర్, రామకృష్ణ, సుంకన్న, రామాంజనేయులు, రాజా మోహన్, చంద్రయ్య, హరి, చిన్న నారపరెడ్డి, హరి కృష్ణ మరియు తదితరులకు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్, గుంతకల్లు అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి టీడీపీ కుటుంబ సభ్యులు వారికీ దీక్ష శిబిరం వద్ద సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు క్షేమంగా వుండాలని ఆయుష్షు హోమం

రేపల్లె (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ, సత్వరమే ఆయన విడుదల కావాలని కోరుతూ, వారి క్షేమం కోరి సంకట హర గణపతి హోమ సహిత ఆయుష్షు హోమం అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ టీడీపీ కార్యాలయం రేపల్లె నందు శ్రీమాన్ కూరపాటి మారుతీ స్వామి వారి బృందంచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అందరు ధైర్యంగా ఉండండి..

# మరో కొద్ది నెలలో మన ప్రభుత్వం వస్తుంది

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు (చైతన్యరథం) :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటలకు 18 గ్రామాల ముఖ్య నేతల, కార్యకర్తలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమావేశం నిర్వహించారు.
సాయంత్రం 7 గంటల నుండి 7.05 నిముషాల వరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, చంద్రబాబు నాయుడుకి సంఘీభావంగా గ్రామాలలో ఎక్కడికక్కడ గంట మోగిస్తూ లేదా శబ్దం చేస్తూ నిరసన తెలియజేయాలని కోటం రెడ్డి అన్నారు. అక్టోబర్ 2వ తేదీ ఉదయం 9.30 గంటలకు గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఓ గాంధీ మహాత్ముడా నువ్వు తెచ్చిన స్వాతంత్రం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడా కనిపించడం లేదు. అంబేద్కర్ మీరు రాసిన రాజ్యాంగ ఆంధ్ర రాష్ట్రంలో అమలు కావడం లేదని అంబేద్కర్ బొమ్మ వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. జిల్లాలో ఉండే ముఖ్య నాయకులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరవుతారు. పోలీసుల నిర్బంధాలను, నిషేధాజ్ఞలను లెక్కచేయకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గాలమీదే ప్రధానంగా ఉందన్నారు.

జిల్లాలో 10కి 10 స్థానాలు తెలుగుదేశం,జనసేన కూటమి గెలిచి తీరుతుందని ఆయన అన్నారు. కష్టాలో ఎవరైతే తెలుగుదేశం పార్టీకి పనిచేసారో వారికీ ఎల్లప్పుడూ నేను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జులు సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాబుకి తోడుగా..
భువనమ్మకు అండగా..మేము సైతం



- కమ్మ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రిలే నిరాహారదీక్ష

**ఆదోని (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదోనిలో మీనాక్షి నాయుడు అన్న ఆధ్వర్యంలో ఆదోనిలో నిర్మల్ థియేటర్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్షలో ఆదోని కమ్మ సంఘ అధ్యక్షులు దీప్తి మురళి,మరియు డాక్టర్స్ వినయ్,సాంబ, నివాశ్ , గౌతమ్ నాయుడు, అఖిల్, బసాపూరం శేఖర్,బెల్దొన కిష్టప్ప, వెంకట్రాముడు, రఘు కూర్చోవడం జరిగింది. ఇందులో కమ్మ కులపెద్దలు అందరూ కలిసి పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్న, సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, దిలీప్ నాయుడు, బాబు నాయుడు ,దాతన రంగన్న, రామస్వామి, సత్యన్న, సుధాకర్, నాగా ప్రసాద్, శ్రీధర్, జగదీష్, కుమార్, సత్యారజు, సూర్యవతి, నాగరాజు చౌదరి,తదితరులు మరియు టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలని రామాలయంలో ప్రత్యేక పూజలు



- మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలి అని రామాలయంలో ప్రతేక పూజలు నిర్వహించిన మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మరియు పార్టీ శ్రేణులు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ త్వరగా కేసు నుండి విముక్తి చెంది విడుదలై ప్రజాస్వామ్యంలో ప్రజాల పక్షాన పోరాటం చేసే శక్తీ బాబుకి కల్పించాలని కోరుతూ సుందరపురం నుండి బాలసీమ గ్రామం సుమారు 5కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం వరకు కాలినడకన సైకో పోవాలి..సైకిల్ రావాలి అనే నినాదంతో...మేము సైతం బాబు కోసం, చంద్ర బాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పార్టీ జెండాలు పట్టుకొని ఆలయం వద్దకు చేరుకొని స్వామి వారికీ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఇంచార్జ్ బగ్గు రమణ మూర్తి, సీనియర్ నాయకులు జల్లు చంద్రమౌళి , మెండ సత్యనారాయణ గారు, ముంజి శ్రీరాములు, రంగనాయకులు, వెంకన్న, బడాన కోటిబాబు , తమ్మి నేని గోపి, పాపారావు చంద్రమౌళి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విధ్వంసకరపాలన సాగుతుంది : చదలవాడ



**నరసరావుపేట (చైతన్యరథం) :** చంద్రబాబు తన పాలనలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ప్రారంభిస్తే ,సైకో జగన్ అధికారంలోకి వచ్చి స్కిల్ డెవలప్మెంటుని కిల్ చేసే విధ్వంస పాలన సాగిస్తున్నారని డాక్టర్ చదలవాద అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామం నందు పర్యటించిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు గ్రామంలో తెలుగు మహిళలతో కలిసి కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికి తిరిగి 'బాబుతో నేను' కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ వేలకోటను దోచిన దొంగ తన దోపిడీ దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటూ మరో పక్క 45 ఏళ్లుగా రాజకీయాల్లో నిజాయితీకి మారుపేరుగా నిలిచిన చంద్రబాబు మీద అక్రమ కేసులు పెట్టి ఆయన్ను జైల్లో పెట్టడాన్ని దేశవ్యాప్తంగా అందరూ నిరసిస్తున్నారని తెలియజేశారు. నిజాయితీగా రాష్ట్ర ప్రగతికి ప్రజా సంక్షేమానికి పాటుపడిన టీడీపీ అధినేత చంద్రబాబుని రాజకీయ కక్షతో జైలుకి సైకో జగన్ పంపిన, బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. ఎందుకంటే ఆయన గాంధీయవాది ప్రజాస్వామ్య ప్రేమికుడని, తప్పు చేయని నిప్పులాంటి నేత అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నరసరావుపేట ఇన్చార్జి జిలాని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జి, యూనిట్ ఇన్చార్జి, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## 'మేము సైతం బాబు కోసం' కరపత్రాలను పంపిణీ చేసిన గుండుమల



**మదకశిర (చైతన్యరథం) :** అగలి మండల పరిధిలో ఆర్జీ పల్లి పంచాయతీలో దొమ్మసనపల్లి, హనుమపల్లి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలో పాల్గొని అనంతరం మేము సైతం బాబు కోసం అంటూ ఇంటింటికి వెళ్లి మదకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి బాబుతో నేను అనే కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మన అధినేత చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎవరు అధైర్యపడొద్దని తెలిపారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలుపుతూ 9261292612నెంబర్కి మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదకశిర నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారధి రెడ్డి గారు, అగలి జడ్పీటీసీ ఉమేష్, మండల కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, ఎంపీటీసీ చంద్రప్ప, నియోజకవర్గ బీసీ బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, సీనియర్ రిపోర్టర్ వార్త శివన్న,మాజీ ఎంపీటీసీ సత్రప్ప, మాజీ వైస్ ఎంపీపీ యూనిట్ ఇంచార్జ్ రంగనాథ్, రఘు, వీరేశ్, మల్లేష్,తెదేపా నాయకులు దినేష్,లింగరాజు, చిక్కన్న, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్య క్షుడు కృష్ణమూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు,శివన్న, రఘు, మాజీ డీలర్ మల్లేష్, రంగప్ప, వార్డు మెంబెర్ నాగరాజు,సర్వేయర్ హనుమంత రామప్ప, రిటైర్డ్ ఇంజినీర్ మల్లికార్జున, గోవిందప్ప, చిగాన గప్ప,సితన్న, జగన్నాథ్, రంగమ్మ,బూత్ ఇంచార్జ్ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నియంత రాష్ట్రంలా మారిపోయింది : బడేటి చంటి



**ఏలూరు (చైతన్యరథం) :** రాష్ట్రంలో అక్రమాలను ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు, నిలదీస్తే కేసులు, నిరసన తెలిపితే అరెస్టులు... ఇలా నియంత రాష్ట్రంగా మారిపోయిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బడేటి చంటి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఏలూరు చేపల తూము సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 19వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి ప్రారంభించి, మాట్లాడారు. ప్రజాస్వామ్యవాదులంతా చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై ముక్తకంఠంతో నిలదీస్తున్నా వైసీపీ ప్రభుత్వానికి, సైకో జగన్మోహన్ రెడ్డికి కనువిప్పు కలగటం లేదని ఆయన ఆక్షేపించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అథోగతి పాలు చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కల్తీ మద్యంతో పేదల జీవితాలతో ఆడు కుంటున్నారని ధ్వజమెత్తారు. గడిచిన రెండు నెలల నుంచి ప్రజలు డెంగ్యూ, మలేరియా, జ్వరాలతో బాధపడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు జగనన్న సురక్ష పేరిట మరోసారి ప్రజలను మోసగించేందుకు ఎత్తుగడ వేశారని విమర్శించారు. వైసీపీలో చాలామంది ఎమ్మెల్యేలు మనశ్శాంతితో లేరని, సైకో సీఎం చేసిన పనికి ఏం చేయాలో తెలియక రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు కొంతమంది నిరాశక్తత చూపుతున్నారని బడేటి చంటి పేర్కొన్నారు. సీఎం జగన్ నియంత పాలన అంత మయ్యే సమయం దగ్గర పడిందని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనకు చరమగీతం పాడాలని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చేసారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఒంగోలు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మత్స్యకారుల కుటుంబాల ఆధ్వర్యంలో సామూహిక నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సాముహిక నిరాహార దీక్షలో కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చా ర్జ్ బిఎన్. విజయకుమార్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మండల, టౌన్ నాయకులు, మహిళలు, క్లస్టర్ ఇన్చార్జ్లు పాల్గొన్నారు.

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా

# ఈ సైకో ప్రభుత్వాన్ని 160 అడుగుల గొయ్యిలో పాతిపెట్టాలి

**- టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును జైల్లో బంధించి ఎన్నికల్లో అధికార పార్టీ వైసీపీ అక్రమంగా గెలవాలనుకుంటే ఓటర్లు తగిన గుణపాఠం చెబుతారని, ప్రజాక్షేత్రంలో విజయం తమదేనని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేసారు. శనివారం నాడు నియోజకవర్గం కేంద్రం మైలవరంలో చంద్రబాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో కూర్చున్న వారికి సంఘీభావం తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం వాస్తవాలను పక్కన పెట్టి అసత్యాలకు ప్రచారం చేస్తోందని అగ్రహం వ్యక్తం చేసారు. ఏ అధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారు.. ఆయనపై స్కిల్ కేసును రాజకీయ కక్షతోనే పెట్టారు ఆరోపించారు. బాబుతో నేను కార్యక్రమంతో పాటు ఓటర్ వెరిఫికేషన్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్ళాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 1వ తేదీన జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి వారాహి యాత్ర విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారని గుర్తు చేసారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ఇచ్చిన పిలుపునకు అనూహ్య స్పందన వస్తోందని, ఈరోజు రాత్రి 7 గంటల నుంచి 7.05 నిమిషాల నిరసన కార్యక్రమానికి ప్రజలు రెడీ అవుతున్నారని, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న వారికి గట్టిగా వినబడేలా మోత మోగించాలని కోరారు. చంద్రబాబుకు తెలుగువారంతా మద్దతిస్తున్నారని, ఈ క్రమంలో అక్టోబర్ 2 (గాంధీ జయంతి)న నారా భువనేశ్వరి నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు.

# మంగళగిరిలో 17 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

**- సంఘీభావం తెలిపిన గుంటూరు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ వంశీ కృష్ణ, కాలేజీల విద్యార్థులు**



మంగళగిరి టౌన్ (చైతన్యరథం) : మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు 17వ రోజుకు చేరుకున్నాయి. "బాబుతో -నేను" పేరుతో నియోజవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో శనివారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవిలు దీక్షలను ప్రారంభించారు. అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ వంశీ కృష్ణ, కాలేజీల విద్యార్థులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలియజేశారు. సాయంత్రం రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మన్నవ వంశీ కృష్ణ మాట్లాడుతూ 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా నీతినిజాయితీతో పరిపాలన సాగించిన చంద్రబాబును, వేల కోట్ల రూపాయల అక్రమాస్తుల కేసుల్లో నిండి తుడిగా వున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి కక్షపూరితంగానే అరెస్టు చేయించారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వ్యవస్థలను మేనేజ్‌చేస్తోంది ఎవరో రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు.

సీఎం జగన్ ప్రమాణ స్వీకారం చేసిన క్షణం నుంచి ప్రతిపక్ష నేతలను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. చంద్రబాబును అరెస్టు చేసి ఎన్నికలలో గెలవవచ్చు అని జగన్ పగటి కలలు కంటున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు బయటకు వచ్చి చంద్రబాబు తమ మద్దతు తెలియజేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని జగన్ లాంటి నరకాసురుడు పరిపాలిస్తుండటం వల్లనే ప్రజలకు ఈ కష్టలు అన్నారు. మరో ఆరు నెలల్లో తాడేపల్లి ప్యాలెస్ కూలిపోవడం ఖాయమన్నారు. నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా ప్రజల సమస్యలపై పోరాడే నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నదని ధ్వజమెత్తారు. పోలీస్ శాఖలో ఉండాల్సిన కేసులన్నీ జగన్ పైనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. జగన్‌పై వున్న రూ.43 వేల కోట్ల ఈడీ కేసుల్లో కోర్టులో విచారణకు హాజరై తన నిజాయతీని నిరూపించుకోవాలన్నారు.

ప్రజలను భయపెట్టి జగన్ వచ్చే ఎన్నికలలో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారన్నారు. ఓట్ల మార్పిడి చేసి లేని ఓట్లు సృష్టిస్తూ టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని అని అన్నారు. జగన్‌కు కొమ్ముకాయలేక సర్వీసు ఉన్న అధికారులు భయపడుతున్నారన్నారు. ఎన్ని అక్రమ కేసులుపెట్టినా టీడీపీ శ్రేణులు తగ్గేదేలేదన్నారు. వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి, ప్రజలకు విముక్తి కలగాలంటే వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసి టీడీపీని గెలిపించాలని కోరారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాశబ్ధం వినిపించాలి



**- సైకో జగన్ చెవులకి చిల్లులు పడేలా మోత మోగిద్దాం రండి**
**- అంటూ మాజీ కార్పోరేటర్ ధర్మవరం సుజాతారావు పిలుపు**

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రహ్మణి పిలుపు మేరకు నెల్లూరు 47వ డివిజన్ అగ్నిపేట, కంసాలి వీది, గుప్తాపార్కు సెంటర్ లో సైకో జగన్ చెవులకి చిల్లులు పడేలా మోత మోగిద్దాం రండి అంటూ టీడీపీ మాజీ కార్పోరేటర్ ధర్మవరం సుజాతారావు స్థానిక మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి, విజిల్ ఇచ్చి ప్యాలెస్‌లో ఉన్న సైకో జగన్‌కి వినిపించేలా 30వ తేదీ శనివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 నిమిషాల వరకు ఉన్న చోటే మోత మోగించి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాశబ్దం వినిపించాలని కోరారు. ఈ సందర్భంగా సుజాతారావు మాట్లాడుతూ... రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన చంద్రబాబు ఏమో జైల్లో పెట్టారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన అర్థిక ఉగ్రవాది జగన్ బెయిల్‌పై తిరగుతున్నాడు అంటే న్యాయవ్యవస్థలు కూడ నాశనం చేసే పరిస్థితి తీసుకొచ్చారంటే ఇక సామాన్యడు రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు అందరూ సిద్దమౌతున్నారని, అక్రమ అరెస్టు చేస్తే ప్రజాగ్రహం ఎలా ఉంటుందో చూపిద్దాం. తప్పుడు కేసులు బనాయిస్తే వెనక్కి తగ్గమని నిరూపిద్దామని, నిలువెత్తు నిజాయితీ రూపం, తెలుగు తేజం చంద్రబాబుకి మద్దతుగా తెలుగు వారంతా ఉన్నారని నిరూపించే తరుణం ఇది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రావతమ్మ , సాదాన సరోజనమ్మ , పద్మాబాయి , హేమలత , పవిత్ర , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మోత మోగిచ్చిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు

**తిరుపతి (చైతన్యరథం):** నారా లోకేష్ బాబు ఆదేశాల వరకు మోత మోగిద్దాం కార్యక్రమంలో భాగంగా ఎంఆర్ పల్లి కూడలి వద్ద టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో 19 నుంచి 22 డివిజన్ల వరకు డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. హేమంత్ రాయల్ మాట్లాడుతూ ప్యాలెస్ లో ఉన్న సైకో జగన్మోహన్ రెడ్డికి వినిపించేలా మోత మోగించడం జరిగింది. స్కిల్ డెవలప్మెంట్ అనే దానిపైన ఎంత డబ్బు అనేది ఆధారాలు కూడా లేకుండా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసి రాజమండ్రి సబ్ జైల్లో పెట్టడం చూస్తుంటే ఈ జగన్మోహన్ రెడ్డికి మతిస్థిమితం లేనట్లుందని అన్నారు. 2024లో కచ్చితంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అవుతారు అని చెప్పారు. మీరు ఎన్ని అరెస్టులు చేసినా ఎన్ని కేసులు పెట్టినా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, కొండ రెడ్డి, శ్రీనివాసులు, రామచంద్ర రెడ్డి, గంగులయ్య,మధు, నాగేంద్ర, చిన్న,రమేష్, ప్రవీణ్,తరుణ, విశ్వనాథ్, సుధాకర్ నాయుడు,దాము అచారి, సాయి తదితరుల పాల్గొన్నారు.




# పళ్లాలు, విజిల్స్‌తో మార్మోగిన ఎన్టీఆర్ సర్కిల్



**- పళ్లాలు మోగించిన గద్దె దంపతులు**

విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా నారా బ్రాహ్మణి పిలుపుమేరకు మోతమోగిద్దాం కార్యక్రమంలో భాగంగా నేటి సాయంత్రం పటమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నేతృత్వంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున తేదేపా శ్రేణులు, అభిమానులు, మహిళలు పాల్గొని మోతమోగించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ వారు కూడా పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ను రాష్ట్ర ప్రజలంతా ఖండిస్తున్నారని, అందువల్లే మోతమోగిద్దాం అని నారా బ్రాహ్మణి ఇచ్చిన పిలుపుమేరకు తేదేపా శ్రేణులే కాకుండా ప్రజలు కూడా స్వచ్ఛంధంగా స్పందించి ఎక్కడివారు అక్కడే నిరసన తెలియజేశారన్నారు. మహిళలు, పిల్లలు, పురుషులు, యువత రోడ్లపైకి వచ్చి పళ్లాలుమోగిస్తూ, హారన్స్ కొడుతూ, విజిల్స్ వేస్తూ చంద్రబాబు అరెస్ట్ను ఖండించారన్నారు. చంద్రబాబు అరెస్ట్ అన్యాయమని ప్రజలంతా నమ్ముతున్నారని, ప్రజల్లో ఇదే స్ఫూర్తి కొనసాగేలా సుప్రీం కోర్టులో కూడా న్యాయ పోరాటం చేస్తామన్నారు. ప్రజల్లో జగన్ తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయని, భవిష్యత్తులో ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలకు ఎదురు చూస్తున్నారన్నారు. జిల్లాపరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ అక్రమని మేధావులు అంటున్నారని, పోలీసులు ద్వారా ప్రజల ఉద్యమాన్ని అణిచవేయడం జరుగుతుందని, అందువల్లే మోతమోగిద్దాం ద్వారా ప్రజల్లో ఉన్న భావోద్వేగం నేడు తెలిసిందన్నారు. ప్రజల స్వేచ్ఛను ఈ ప్రభుత్వం హరిస్తుందని, న్యాయం, ధర్మం అనేవి ఏవి లేకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, జగన్ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. మోతమోగిద్దాం ద్వారా సామాన్య ప్రజల్లో వచ్చిన స్ఫూర్తితో ఇంక కొంత మంది మేధావులు కూడా భయటకి వచ్చి జగన్ నియంత పాలనను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, అడపా నాగేంద్ర, జనసేన నాయకులు గాదిరెడ్డి అమ్ములు, నర్రా కిషోర్, గద్దె ప్రసాద్, కర్తా కోటేశ్వరరావు, ఎర్నేని వేదవ్యాస్, కె. నాగమణి, రాధారపు యల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

# మోత మోగించిన కొణతనేరి ప్రజలు



శ్రీకాళహస్తి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి పిలుపుమేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి అదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆధ్వర్యంలో రాత్రి 7 గంటల నుంచి ఏడు గంటల ఐదు నిమిషాల వరకు మోత మోగించాలన్న కార్యక్రమాన్ని తొట్టంబేడు మండలం, కొణతనేరి గ్రామ ప్రజలు టీడీపీ విజిల్ వేసుకుంటూ కంచాలు మోగి స్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో టీడీపీ మాజీ ఎంపీపీ పోలమ్మ భారీగా ప్రజలు పాల్గొన్నారు.



శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి టౌన్ సత్యమ్మ దేవాలయం దగ్గర నందు తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొనదం జరిగింది.

# మోత మోగింది... ప్యాలెస్ అదిరింది

చైతన్యరథం



గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం గనికపూడి గ్రామంలో చంద్రబాబుకు మద్దతుగా మోతమోగిస్తున్న ప్రజలు



అధినేత చంద్రబాబుకు మద్దతుగా మోతమోగిస్తున్న టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కుటుంబసభ్యులు



చంద్రబాబుకు మద్దతుగా తన నివాసంలో విజిల్ వేస్తూ నిరసన తెలుపుతున్న టీడీ జనార్ధన్



గన్నవరంలోని రంగన్నగూడెంలో కంచం, గరిటెలు మోగించి నిరసన తెలుపుతున్న ఆళ్ల గోపాలకృష్ణారావు



నెల్లూరు నగరంలో విజిల్ ఊదుతూ డప్పులతో నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామంలో కార్యకర్తల డప్పుల మోత



చిలకలూరిపేటలో శ్రేణులతో కలిసి డప్పులు, కంచం, గరిటెలతో నిరస తెలుపుతున్న ప్రత్తిపాటి పుల్లారావు



పల్నాడు జిల్లా టీడీపీ కార్యాలయం వద్ద డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డప్పుల మోత



యర్రగొండపాలెంలో శ్రేణులతో కలిసి డప్పు మోగిస్తున్న గూడూరి ఎరిక్షన్ బాబు



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో శ్రేణులతో కలిసి డప్పు కొట్టి నిరసన తెలుపుతున్న మోహ్మాద్ నసీర్ అహ్మద్



చంద్రబాబుకు మద్దతుగా కంచం, గరిటె కొట్టి నిరసన తెలుపుతున్న టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



విజయవాడలో ఎమ్.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో విజిల్ వేస్తూ డప్పులు కొడుతూ నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



రాప్తాడులో కంచం, గరిటె మోగిస్తూ నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత




గుడివాడలోని వెనిగండ్ల రాము కార్యాలయం వద్ద కార్యకర్తల మోత మోగిస్తూ నిరసన



మచిలీపట్నంలో శ్రేణులతో కలిసి మోతమోగిస్తున్న మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు

# మోత మోగింది... ప్యాలెస్ అదిరింది

చైతన్యరథం



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నిమ్మల శేషయ్య ఆధ్వర్యంలో శ్రేణుల నిరసన



కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విజిల్ వేస్తూ నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



ధర్మవరంలో కార్యకర్తలతో కలిసి కంచం, గరిటెలతో మోతమోగిస్తున్న పరిటాల శ్రీరామ్



విజయవాడ ఆటోనగర్ పార్టీ కార్యాలయం వద్ద శ్రేణులతో కలిసి మోతమోగిస్తున్న కొత్త నాగేంద్రకుమార్



పుట్టపర్తిలో కార్యకర్తలతో కలిసి డప్పుల మోగిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి



మచిలీపట్నం కోనేరు సెంటర్ వద్ద విజిల్ ఊది నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



గుంటూరు లాడ్జి సెంటర్ వద్ద డప్పులు, విజిల్స్ ఊదుతూ చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న కార్యకర్తలు




తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో డప్పులు కొట్టి నిరసన తెలుపుతున్న చిత్రం



పెదకూరపాడులో శ్రేణులతో కలిసి కంచం, గరిటెలు మోగిస్తూ నిరసన తెలుపుతున్న కొమ్మాలపాటి శ్రీధర్



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో శ్రేణులతో కలిసి డప్పు కొట్టి నిరసన తెలుపుతున్న మొహ్మద్ నసీర్ అహ్మద్



పొన్నూరు నియోజకవర్గం నిడుబ్రోలులో రోడ్లపైకి వచ్చి విజిల్ వేస్తూ నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



శ్రీశైలం ఆత్మకూరులో మోతమోగిస్తున్న టీడీపీ శ్రేణులు



ఒంగోలులో విజిల్ వేస్తూ, డప్పులు మోగిస్తూ బాబుకు మద్దతు తెలుపుతున్న కార్యకర్తలు



శ్రీకాకుళంలో గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో విజిల్ వేస్తూ నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



అహోబిలంలో రోడ్లపైకి వచ్చి చంద్రబాబుకు మద్దతుగా విజిల్ వేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులు

# మోత మోగింది... ప్యాలెస్ అదిరింది



ఇచ్ఛాపురంలో విజిల్ ఊదుతూ నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్



శ్రేణులతో కలిసి డప్పులు మోగిస్తూ చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న కూన రవికుమార్



డప్పులు మోగిస్తూ నందికొట్కూరులో కార్యకర్తలు నిరసన



ఆళ్లగడ్డలో భూమా అఖిల ప్రియ ఇంటి వద్ద కంచం, గరిటెలు మోగిస్తూ కార్యకర్తల నిరసన



ప్రత్తిపాడు నియోజకవర్గంలో విజిల్స్ వేస్తూ రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



నంద్యాలలో శ్రేణులతో కలిసి విజిల్ ఊది నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, భూమా



పాణ్యంలో గంటలు మోగిస్తూ ఆందోళనకు దిగిన నియోజకవర్గ టీడీపీ నేత గౌరు చరితారెడ్డి



బి.కొత్తకోటలో విజిల్ వేస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



మదనపల్లిలో దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో విజిల్ ఊదుతూ నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



రాజంపేటలో శ్రేణులతో కలిసి విజిల్ ఊదుతూ మోతమోగిస్తున్న నాయకులు, కార్యకర్తలు



రైల్వేకోడూరులో రోడ్లపైకి వచ్చి కంచం, గరిటెలతో మోతమోగిస్తున్న కార్యకర్తలు



వీరబల్లి మండలంలో విజిల్ వేస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



హిందూపురం సెంటర్ లో మోతమోగిస్తున్న కార్యకర్తలు



నందులూరు మండలంలో డప్పులు కొడుతున్న శ్రేణులు



కోవూరులో శ్రేణులతో కలిసి మోతమోగిస్తున్న పోలంరెడ్డి దినేష్ రెడ్డి

# మోత మోగింది... ప్యాలెస్ అదిరింది




చంద్రబాబుకు మద్దతుగా బోరుపాలెంలో విజిల్ ఊదుతూ నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


చంద్రబాబుకు మద్దతుగా శ్రేణులతో కలిసి విజిల్ ఊదుతున్న నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి


రాయచోటిలో కార్యకర్తలతో కలిసి విజిల్ వేస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్న రమేష్ కుమార్ రెడ్డి


మడకశిరలో విజిల్ వేస్తూ చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న కార్యకర్తలు


చీరాలలో అధినేతకు అండగా మోతమోగిస్తున్న కార్యకర్తలు


సంతనూతలపాడులో శ్రేణులతో కలిసి మోతమోగిస్తున్న బి.ఎన్ విజయ్‌కుమార్


పుట్టపర్తిలోని ఆమడగూరు మండలంలో అధినేత చంద్రబాబుకు మద్దతుగా ఓ కార్యకర్త కుటుంబం నిరసన


జగ్గంపేటలో శ్రేణులతో కలిసి కంచం, గరిటెలతో మోతమోగిస్తున్న జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్


పెనుకొండలో శ్రేణులతో కలిసి విజిల్ వేస్తూ నిరసన తెలుపుతున్న బీ.కే పార్థసారథి


శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న గోనుగుంట్ల కోటేశ్వరరావు


నిడదవోలులో బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా నిరసన తెలుపుతున్న మహిళలు


గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం గింజావారిపాలెంలో చంద్రబాబుకు మద్దతుగా కంచం, గరిటెలతో నిరసన


కాకినాడలో విజిల్ ఊదుతూ నిరసన వ్యక్తం చేస్తున్న వనమాడి కొండబాబు


మంగళగిరి టౌన్‌లో కంచం, గరిటెలతో మోతమోగిస్తున్న కార్యకర్తలు


రాప్తాడులో కంచం, గరిటెలతో మోత మోగిస్తున్న కార్యకర్తలు

# మోత మోగింది... ప్యాలెస్ అదిరింది




చిత్తూరులో బైక్ హారన్లు మోగిస్తూ బాబు మద్దతు పలుకుతున్న కార్యకర్తలు


సత్తెనపల్లిలో శ్రేణులతో కలిసి చంద్రబాబుకు మద్దతుగా కంచం, గరిటెలతో మోతమోగిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ


కాకినాడలో రోడ్డుపైకి వచ్చి విజిల్స్ ఊదుతూ బాబుకు మద్దతు తెలుపుతున్న కార్యకర్తలు


మదనపల్లిలో బైక్ హారన్ మోగిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో నిరసన


జగ్గయ్యపేటలో శ్రేణులతో కలిసి బాబుకు మద్దతుగా కంచం, గరిటెలతో మోతమోగిస్తున్న శ్రీరాం తాతయ్య


నెల్లూరులోని తన కార్యాలయం వద్ద బాబుకు మద్దతుగా ప్లకార్డుల ప్రదరిస్తూ మోతమోగిస్తున్న ఆనం రామనారాయణరెడ్డి


మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కటారి హేమలతో ఆధ్వర్యంలో మోత మోగిస్తున్న కార్యకర్తలు


విజయవాడ నగరంలో డప్పులు, విజిల్ ఊదుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


నరసరావుపేటలో చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో విజిల్ ఊదుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


అద్దంకిలో కార్యకర్తలతో కలిసి విజిల్ ఊదుతూ నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


తిరుపతి నియోజకవర్గం ఎం.ఆర్.పల్లి కూడలిలో బాబుకు మద్దతుగా మోతమోగిస్తున్న కార్యకర్తలు


డోన్ పట్టణంలో డప్పులు మోగిస్తూ నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


శ్రీకాళహస్తి తొట్టంబేడులో డప్పులు మోగిస్తూ చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న కార్యకర్తలు


చంద్రబాబుకు మద్దతుగా విజిల్ ఊదుతున్న కార్యకర్తలు

# మోత మోగింది... ప్యాలెస్ అదిరింది




గూడూరులో చంద్రబాబుకు మద్దతుగా డప్పులు మోగిస్తున్న కార్యకర్తలు


ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి, సిరివెళ్ల, రుద్రవరం మండలాల్లో శ్రేణుల డప్పుల మోత



తిరుపతిలో డప్పులు మోగిస్తున్న కార్యకర్తలు


విజయవాడలో రోడ్డుపైకి వచ్చి విజిల్ ఊదుతున్న కార్యకర్తలు


చంద్రబాబుకు మద్దతుగా బనగానపల్లెలో కంచం, గరిటెలతో మోతమోగిస్తున్న తెలుగు మహిళలు


యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలంలో శ్రేణుల నిరసన


చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ కాణిపాకంలో కంచం, గరిటెలతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


యర్రగొండపాలెం నియోజకవర్గం త్రిపురాంతకం మండలంలో నిరసన


చంద్రబాబుకు మద్దతుగా కంచం, గరిటెలతో మోతమోగిస్తున్న గద్దె అనురాధ దంపతులు


వెంకటగిరిలో కురుగొండ్ల ఆధ్వర్యంలో డప్పుకొట్టి అధినేతకు మద్దతు తెలుపుతున్న కార్యకర్తలు


కైకలూరులో రోడ్డుపై డప్పుల మోతతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


చంద్రబాబుకు మద్దతుగా తన నివాసంలో కంచం మోగిస్తున్న చింతమనేని ప్రభాకర్


పోలవరంలో విజిల్ ఊదుతున్న నాయకులు, కార్యకర్తలు


చంద్రబాబుకు మద్దతుగా కంచం మోగిస్తున్న మహిళా కార్యకర్తలు


నెల్లూరులో గంటలు మోగిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, కార్యకర్తలు

# అవినీతిపై కన్నెర్ర చేసిన మోదీ!

## ఆవు పేడను కూడా వదలడం లేదు..

రాయపూర్: భూపేష్ బఘేల్ సారథ్యంలోని ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి నిలయంగా మారిందని, కనీసం ఆవుపేడను కూడా వదలడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో శనివారంనాడు నిర్వహించిన 'పరివర్తన్ మహా సంకల్ప్' ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రానికి ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుపడుతోందని ఆరోపించారు. 'ప్రజల కలలను సాకారం చేయడమే నా లక్ష్యం'. ఇక్కడ కూడా బీజేపీ ప్రభుత్వం ఉన్నప్పుడే ఇది సాకారమవుతుంది.



రాష్ట్రాభివృద్ధికి ఢిల్లీ నుంచి మేము ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇక్క డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రయత్నాలను నిర్వీర్యం చేస్తోంది. గత ఐదేళ్లలో రోడ్లు, రైల్, విద్యుత్, ఇతర అభివృద్ధి పథకాలం కోసం ఛత్తీస్‌గఢ్‌కు వేల కోట్లు ఇచ్చాం. రాష్ట్రాభివృద్ధి కోసం మా వద్ద నిధుల కొరత లేదు" అని మోదీ చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో పేరుకుపోయిందని, లిక్కర్‌లో అవినీతి, ఆవు పేడలో అవినీతి, చివరకు పీఎం గరీబ్ కల్యాణ్ యోజన కింద ఇచ్చిన రేషన్ వ్యవహారంలోనూ అవినీతికి పాల్పడుతోందని మోదీ ఆరోపించారు. అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందంటూ ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి టీఎస్ సింగ్ దేవ్ చేసిన ఆరోపణలను ప్రధాని తోసిపుచ్చారు. ఛత్తీస్‌గడ్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల కోసం వేల కోట్లకు భారత ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, అయితే ఛత్తీస్‌గఢ్ సర్కార్ వాటికి మోకాలు అడ్డటం, జాప్యం చేయడం చేస్తోందని విమర్శించారు.

ప్రజలకు ఢిల్లీ నుంచి తాము ఎంత చేయాలనుకున్నా వాటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరనీయడం లేదని అన్నారు. అయితే ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ ప్రజలు మార్పు కోసం ఉత్సుకతతో ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ అగడాలు ఇంకెంతమాత్రం సహించేది లేదనే నిర్ణయానికి వచ్చారని మోదీ అన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరాంతో సహా ఈ ఏడాది చివర్లో ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. 2018 ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి అధికార బీజేపీని కాంగ్రెస్ ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

## మణిపూర్‌లో చల్లారని ఆగ్రహజ్వాలలు

### - నిందితులను కఠినంగా శిక్షిస్తామన్న సీఎం



మణిపూర్ : రాష్ట్రంలో ఇద్దరు విద్యార్థుల దారుణ హత్య ఉదంతానికి సంబంధించిన వీడియోలు విడుదలైన తరువాత సీఎం బీరెన్ సింగ్ పై ఆగ్రహజ్వాలలు మిన్నంటాయి. హత్యలను నిరసిస్తూ రాజధాని ఇంఫాల్‌లో ప్రజలు, విద్యార్థులు భారీ నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం కీలక ప్రకటన చేశారు. హత్యకు పాల్పడిన నిందితులను ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. వారికి కఠిన శిక్షలు పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల అనుమానాస్పద మృతి తరువాత రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అప్పటి నుంచి ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్నారు. నిరసనల కారణంగా ప్రభుత్వం అక్టోబర్ 1 వరకు ఇంటర్నెట్ సేవలపై మళ్లీ నిషేధం విధించింది. ఈ కేసును ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇంఫాల్‌లోని మణిపూర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్సెస్ సీనియర్ అధికారులు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై చర్చించారు.

**సీఎం పూర్వీకుల ఇంటిపై దాడి..**

ఇంఫాల్‌లోని మణిపూర్ సీఎం పూర్వీకుల ఇంటిపై గురువారం రాత్రి నిరసనకారుల దాడికి ప్రయత్నించింది. వారిని చెదర గొట్టడానికి భద్రతా దళాలు టియర్ గ్యాస్‌ను ప్రయోగించాయి. ఈ ఏడాది ప్రథమార్థంలో కుకీ, మైతేయి తెగల మధ్య ఘర్షణతో అల్లాడిపోయిన రాష్ట్రం ఆ గాయాల నుంచి కోలుకోకముందే మరో ఘర్షణతో అట్టుడుకుతోంది.

## సీఎం అభ్యర్థిని ప్రకటించిన రాహుల్ గాంధీ

భోపాల్ : మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును ముందుగానే ప్రకటించింది. భోపాల్‌లోని షాజపూర్‌లో శనివారంనాడు జరిగిన కాంగ్రెస్ 'జన్ ఆక్రోష్ యాత్ర'లో పాల్గొన్న కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక ప్రకటన చేశారు. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా కమల్ నాథ్ పేరును అధికారికంగా ప్రకటించారు. దీంతో సభావేదికపై ఉన్న కమల్‌నాథ్ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. అంతలోనే తెప్పరిల్లి సంతోషంతో సభికులకు, వేదికపై ఉన్న అందరికీ అభివాదం చేశారు. కమల్‌నాథ్ పేరును సీఎం అభ్యర్థిగా ప్రకటించిన రాహుల్ గాంధీ ఆయన రాష్ట్రానికి మాజీ సీఎంగా చేసిన సేవలను ప్రశంసించారు. రాష్ట్రం కోసం అహర్నిశలు ఎలా కష్టపడాలో కమల్‌నాథ్‌కు బాగా తెలుసునని, తన సామర్థ్యం ఏమిటో ఆయన నిరూపించుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, తన హయాంలో అసంపూర్తిగా ఉన్న పనులన్నింటినీ ఆయన పూర్తి చేస్తారని రాహుల్ భరోసా ఇచ్చారు.



కమల్‌నాథ్‌కు పోటీ ఎవరూ మధ్యప్రదేశ్‌లో లేరని, కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. దేశంలోనే అవినీతికి కేంద్ర స్థానంగా మధ్యప్రదేశ్ నిలుస్తోందని శివరాజ్ సింగ్ చౌహాన్ హయాంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఈ పోరాటం కాంగ్రెస్, ఆర్ఎస్ఎస్-బీజేపీల మధ్య సిద్ధాంతాల పోరని, ఒకవైపు మహాత్మా గాంధీ ఉన్నారని, మరోవైపు గాడ్సే ఉన్నారని పరోక్షంగా బీజేపీని తప్పుపట్టారు.

బీజేపీ ఎక్కడకు వెళ్లినా విద్వేషాలను ప్రోత్సహిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రేమ, గౌరవం, సౌభ్రాతృత్వానికి పాటు పడుతుందని, పేదలు, రైతులకు అండగా నిలు స్తుందని చెప్పారు. ఓబీసీలను ప్రధానమంత్రి మోదీ వంచించారని విమర్శించారు. ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు గడువు పెంపు



ఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2వేల నోట్ల చెలామణి నుంచి వెనక్కి తీసుకున్న దేశ వ్యాప్తంగా తెలిసిందే. నోట్ల డిపాజిట్, మార్పిడికి సెప్టెంబర్ 30 వరకు గడువు విధించింది కేంద్రం. ఈ క్రమంలో ఆర్‌బీఐ మరోసారి గడువును పొడిగించింది. అక్టోబర్ 7 వరకు ప్రజలు నోట్లను మార్చుకోవచ్చని తెలిపింది.

ఇప్పటికే 90శాతానికిపైగా తిరిగి వచ్చాయని గతంలో పేర్కొంది. ఉపసంహరణపై సమీక్ష జరిపిన ఆర్‌బీఐ మరోసారి నోట్లను మార్చుకునేందుకు గడువును పొడిగించాలని నిర్ణయించినట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.2వేలనోట్లు చట్టబద్ధంగా చెల్లుబాట వుతాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఎవరివద్దనైనా నోట్లు ఉంటే బ్యాంకుల్లో, పోస్టాఫీస్‌లలో మార్చుకోవచ్చని పేర్కొంది. ఇదిలా ఉండగా.. మే 16న ఆర్‌బీఐ రూ.2వేలనోట్లను ఉపసంహరించు కుంటున్నట్లు ప్రకటించింది. అదే నెల 19 నుంచి నోట్లను మార్చుకు నేందుకు అవకాశం ఇచ్చింది.

అయితే, చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 93 శాతం బ్యాంకులకు తిరిగి వచ్చినట్లు ఈ నెల 2న ఆర్బీఐ తెలిపింది. ప్రధాన బ్యాంకుల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం రూ.2000 డినామినేషన్‌లో ఉన్న మొత్తం నోట్లలో 87 శాతం డిపాజిట్ల రూపంలో ఉండగా, దాదాపు 13 శాతం ఇతర డినామినేషన్ నోట్లలోకి మార్చుకున్నట్లు వివరించింది. ఇంకా ఎవరవద్దనైనా రూ.2000 నోట్లు ఉంటే సమీపంలోని బ్యాంక్ బ్రాంచ్‌కి వెళ్లి రూ.2వేల నోట్లను మార్చుకోవచ్చని ఆర్‌బీఐ వివరించింది.

## 31 ఏళ్ల నాటి కేసులో 215 మంది ప్రభుత్వ ఉద్యోగులకు శిక్ష

### - 18 మంది మహిళలపై రేప్ కేసులో..

తమిళనాడు : బాధ్యతాయుత ఉద్యోగంలో ఉన్న వ్యక్తులే వారి పాలిట నరరూప రాక్షసులు అయ్యారు. ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 18 మంది మహిళలపై అత్యాచారం, లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. అయితే నిందితుల్లో అంతా పోలీసులు, అటవీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు ఉండటం తీవ్ర సంచలనంగా మారింది. ఇక ఈ కేసు 1992 నాటిది కాగా.. 31 ఏళ్ల తర్వాత మద్రాస్ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుతో 3 దశాబ్దాలుగా పోరాటం సాగిస్తున్న బాధితులకు న్యాయం దక్కినట్లు అయింది. దీంతో పాటు బాధితులకు ఒక్కొక్కరికీ రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని మద్రాస్ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ ఘటన తమిళనాడులో జరిగింది. ఇక ఈ కేసు విషయాల్లోకి వెళ్తే, 1992 లో తమిళనాడులోని ధర్మపురి జిల్లా కల్వరాయన్ కొండ ప్రాంతంలో దట్టమైన అటవీ ప్రాంతంలో వాసాత్తి అనే చిన్న గ్రామం ఉంది. అయితే ఆ గ్రామంలో ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతోందని పోలీసులకు సమాచారం అందింది.

ఈ నేపథ్యంలోనే భారీగా ఆ ప్రాంతా నికి చేరుకున్నారు. 1992 జూన్ 20 వ 155 మంది అటవీ సిబ్బంది, 108 మంది పోలీసులు, ఆరుగురు రెవెన్యూ శాఖ అధికారులు కలిపి మొత్తం 269 మంది ఆ గ్రామాన్ని చుట్టుముట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి తనిఖీలు చేశారు. ఆ సోదాల్లో కొన్ని ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించి 90 మంది మహిళలు, 43 మంది పురుషులపై పోలీసులు కేసు నమోదు



చేశారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా ఆ తర్వాతే అసలు ఘటన చోటు చేసుకుంది. అటవీ ప్రాంత ప్రజలు వారిని ఏం చేసినా అడిగే వారే ఉండరు.. పైగా ఎర్రచంద్రనం స్మగ్లింగ్ చేస్తూ దొరికిపోయారని భావించిన ఆ ప్రభుత్వ అధికారులంతా ఆ గ్రామస్థులకు నరకం చూపించారు. ఆ గ్రామంలో ఉన్న 18 మంది గిరిజన మహిళలపై అత్యాచారం, లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనపై వెంటనే బాధితులు ఆరూర్ పోలీసులను ఆశ్రయించారు. అయితే పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులపై కేసు నమోదు చేసేందుకు వారు నిరాకరించారు.

దీంతో ఇలా తమకు న్యాయం జరగదని భావించిన బాధితులు ఏకంగా సుప్రీంకోర్టు గడప తొక్కారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. నిందితులందరిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

అయితే సుప్రీంకోర్టు మొట్టికాయలతో కేసు నమోదు చేసినా విచారణ మాత్రం ముందుకు సాగలేదు. దీంతో ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బాధితులు మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చివరికి 1995 ఫిబ్రవరి 24 వ తేదీన ఈ కేసును ధర్మాసనం సీబీఐకి బదిలీ చేసింది. ఈ క్రమంలోనే దర్యాప్తు జరిపిన సీబీఐ అధికారులు వాసాత్తి గ్రామంలో విధ్వంసం సృష్టించిన మొత్తం 269 మందిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో 2011 సెప్టెంబరు 29 వ తేదీన ధర్మపురి జిల్లా కోర్టు తీర్పు వెలువరించింది. అయితే అప్పటికే నిందితుల్లో కొంతమంది చనిపోవడంతో తీర్పు వెలువరించేనాటికి బతికి ఉన్న 215 మందిని దోషులుగా తేల్చి వారికి శిక్షలు విధించారు.

ఈ 215 మంది దోషుల్లో 12 మందికి పదేళ్ల జైలు, ఐదుగురికి ఏడేళ్లు, మిగిలిన వారికి ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించాయి. అయితే ధర్మపురి జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేసిన నిందితులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేల్‌మురుగన్ ఈ కేసుకు సంబంధించి సంచలన తీర్పును వెలువరించారు. ఈ కేసులో 215 మందికి జైలుశిక్ష విధిస్తూ కింది కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. దీంతోపాటు 18 మంది బాధిత మహిళలకు ఒక్కొక్కరికీ రూ.10 లక్షల పరిహారం అందించాలని మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. ఇందులో రూ.5 లక్షలు నిందితులు.. మరో రూ.5 లక్షలు ప్రభుత్వం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ ఘటన జరిగిన సమయంలో విధుల్లో ఉన్న ధర్మపురి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అటవీ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పింది. ఇక ఒకే కేసులో ఇంతమందికి శిక్షపడడం దేశచరిత్రలో ఇదే ప్రథమం.



# తుఫాను గుప్పెట్లో న్యూయార్క్

అమెరికాలోని న్యూయార్క్ నగరం అత్యంత దారుణంగా మారింది. ఈ నేపథ్యంలో నగరంలో ఎమర్జెన్సీ విధించారు. భారీ వర్షాలకు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇళ్లలోకి నీరు చేరింది. చాలా మంది రోడ్డుపై తమ కార్లలో చిక్కుకున్నారు. చాలా ప్రాంతాలు నీట మునిగాయి.

ఎక్కడ చూసినా నీళ్లే కనిపిస్తున్నాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రయాణాన్ని వాయిదా వేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఎక్కడికీ వెళ్లవద్దని నిషేధాజ్ఞలు విధించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా నగరం పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మెట్రో సేవలు నిలిచిపోయాయి. రోడ్లు, రోడ్లు జలమయమయ్యాయి. సబ్‌వే వ్యవస్థ నిలిచిపోయింది. వరదల కారణంగా లాగార్డియా విమానాశ్రయంలో విమానాలు ఆలస్యమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో 5 అంగుళాల (13 సెం.మీ.) కంటే ఎక్కువ వర్షం కురిసింది. నగరంలో ఏడు అంగుళాల వరకు వర్షం కురిసే అవకాశం ఉంది. న్యూయార్క్ గవర్నర్ కాథీ హొచుల్ నగరంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రాత్రి 13 సెంటీమీటర్లు, పగటిపూట 18 సెంటీమీటర్ల వర్షం కురిసిందని హొచుల్ తెలిపారు. అయితే వర్షం, వరదల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదని అధికారులు తెలిపారు. వరదలు, వర్షం కారణంగా ట్రాఫిక్ మొత్తం స్తంభించింది. భారీ వర్షాల కారణంగా న్యూయార్క్ నగరం, లాంగ్ ఐలాండ్, హడ్సన్ వ్యాలీలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు, మొత్తం ప్రాంతం వరదలతో నిండిపోయింది. నదులను గుర్తు చేసుకున్నారు. కాబట్టి ప్రజలు తమ భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం రోడ్డుపై ప్రయాణించవద్దని హెచ్చరించారు.



## రైఫిల్ ఫైరింగ్‌లో ఎలాన్ మాస్క్



ట్విట్టర్ యజమాని ఎలాన్ మస్క్ ఎప్పుడూ ఏదో ఒక కొత్త పని చేస్తుంటారు. తన ప్రతీ యాక్టివిటీని సోషల్ మీడియా హ్యాండిల్లో షేర్ చేస్తుంటారు. ఈసారి ఎలాన్ మస్క్ 'బారెట్ 50 క్యాలిబర్ స్నైపర్ రైఫిల్ తో ఫైరింగ్ చేసి ఎంజాయ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన ఫోకస్డ్‌గా రైఫిల్‌ను చేతపట్టి.. రెచ్చిపోయి కాల్పులు జరుపుతుండటాన్ని మనం వీడియోలో చూడొచ్చు. ఇవాళ ఉదయం 6 గంటలకు అయన ఈ వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. 26 సెకన్ల నిడివి గల ఈ వీడియోకు ఎలాన్ మస్క్.. "హిప్-ఫైరింగ్ మై బారెట్ 50 కాల్" అని టైటిల్ పెట్టారు.

## గబ్బిలాల గుహలో 6200 ఏళ్ల నాట పురాతన బూట్లు



స్పెయిన్‌లోని ఓ బ్యాట్ రోస్ట్‌లో యూరప్‌లోని పురాతన చెప్పులను పరిశోధకులు కనుగొన్నారు. 6200 ఏళ్ల నాటి చెప్పు దొరికింది. స్పెయిన్‌లోని గ్రెనడా నగరానికి సమీపంలో ఉన్న క్యూవా డి లాస్ ముర్సిలాగోస్ వద్ద చెప్పులు, పనిముట్లు కనుగొన్నారు. ఇవి 19వ శతాబ్దానికి చెందిన వేటగాళ్ల శ్మశానవాటిక అని సైన్స్ అడ్వాన్సెస్ జర్నల్‌లో పరిశోధకులు తెలిపారు. రేడియోకార్బన్ డేటింగ్ ద్వారా బూట్లు డేటింగ్ చేయబడ్డాయి. గడ్డి లాంటి పదార్థాలతో తయారు చేసిన 22 చెప్పులు ఇక్కడ ఉన్నాయి అని అన్నారు. గతంలో, ఉత్తర ఆఫ్రికాలో చెప్పులు తయారు చేయడానికి గడ్డిని ఉపయోగించారు. ఇంతకుముందు, మానవులు గడ్డిని చూర్ణం చేయడం ద్వారా బుట్టలు, సంచులు, చెప్పులను తయారు చేశారని పరిశోధకులు కనుగొన్నారు. 20 నుంచి 30 రోజుల పాటు గడ్డిని ఎండబెట్టిన తర్వాత వీటిని తయారుచేస్తారు. 5500 సంవత్సరాల క్రితం అర్మేనియాలో ఇలాంటి చెప్పులు కనుగొనబడ్డాయి. 1991లో ఇటలీలో కనుగొన్న ప్రాచీన మానవుడు వీటిని ధరించినట్లు పరిశోధకులు పేర్కొన్నారు.

గుహలోపల తేమ లేకపోవడమే కళాఖండాలు ఇంత కాలం భద్రపరచబడడానికి కారణం. తక్కువ తేమతో కూడిన వాతావరణం మధ్య ఆసియా, డెడ్ సముద్రంలోని కళాఖండాల ఆవిష్కరణకు దోహదపడింది. ఈ గుహ తవ్వకం 1857లో ప్రారంభమైంది. త్రవ్వకాల వల్ల చాలా వరకు కళాఖండాలు దెబ్బతిన్నాయని పరిశోధకులు తెలిపారు.

# ఆసియా క్రీడల్లో దుమ్మురేపుతున్న భారత షూటర్లు



ఆసియా క్రీడల్లో భారత షూటర్లు దుమ్మురేపుతున్నారు. శుక్రవారం జరిగిన మహిళల వ్యక్తిగత 10మీటర్ల ఎయిర్ పిస్టల్, పురుషుల 50మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగాల్లో భారత్‌కు రెండు స్వర్ణ పతకాలు దక్కాయి. వ్యక్తిగత 10మీ. ఎయిర్ పిస్టల్‌లో పాలక్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నది. 17ఏళ్ల ఆ షూటర్ .. అందరి అంచనాల్ని తలకిందులు చేస్తూ బంగారు పతకాన్ని ఎగరేసుకుపోయింది. వ్యక్తిగత ఈవెంట్‌లో పాలక్ ముందు నుంచే దూసుకెళ్లింది. 13 షాట్స్ తర్వాత ఆమె 131.4 స్కోర్‌తో లీడింగ్‌లో ఉంది. 23 షాట్స్ తర్వాత పాలక్.. 232.6 స్కోరుతో, ఇషా సింగ్ 229.2 స్కోరుతో రెండో స్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకుంది. పురుషుల 50మీటర్ల ఎయిర్ రైఫిల్-3 విభాగంలో భారత షూటర్లు ప్రపంచ రికార్డు నమోదు చేశారు. శుక్రవారం జరిగిన ఫైనల్లో ఐశ్వరీ ప్రతాప్‌సింగ్ థోమర్, స్వప్నిల్ కుశాలే, అఖిల్ షోరెన్‌లతో కూడిన భారతజట్టు అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని సాధించింది. అలాగే 1796 పాయింట్లతో ప్రపంచ రికార్డును బద్దలుకొట్టింది. ఇప్పటి ఈ రికార్డు అమెరికా పేరిట ఉంది. 2022లో జరిగిన క్యాట్ చాంపియన్‌షిప్ పోటీల్లో అమెరికా 1761 పాయింట్లు ఈ రికార్డును నెలకొల్పింది. ఇక 1763 పాయింట్లతో దక్షిణ కొరియా రెండు జట్లు రజత, కాంస్య పతకాలను సొంతం చేసుకున్నాయి. అలాగే 10మీ. ఎయిర్ పిస్టల్ టీమ్ విభాగంలో భారత జట్టు కాంస్య పతకం గెలుపొందింది. ఈశా సింగ్, పాలక్, దివ్యా సుబ్బారాజ్‌తో కూడిన జట్టు మొత్తం 1731 పాయింట్లు నమోదుచేసింది. ఇదే విభాగంలో 1736 పాయింట్లతో చైనా బంగారు పతకం, 1723పాయింట్లతో చైనీ తైపీ రజతం కైవసం చేసుకున్నాయి. టెన్నిస్‌లో ఇప్పటి వరకు నిరాశాజనక ఫలితాలు నమోదు కాగా.. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ డబుల్స్‌లో రజత పతకం భారత్ సాధించింది. డబుల్స్ విభాగంలో సాకేత్ మైనేని, రామ్‌కుమార్ రామనాథన్ జోడీ సిల్వర్ గెలుచుకుంది. రామ్‌కుమార్‌కు ఆసియా క్రీడల్లో తొలి మెడల్ కాగా.. సాకేత్‌కి ఇది మూడోది కావడం విశేషం. ఇప్పటి వరకు ఆసియా క్రీడల్లో భారత పతకాల సంఖ్య 30కి చేరింది. దీంతో పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానానికి చేరుకుంది. మహిళల హాకీ జట్టు గ్రూప్-ఏ లీగ్ దశలో మరో మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు 6-0తో మలేషియాను చిత్తు చేసింది. తొలి క్వార్టర్ ముగిసే సరికే భారత్ 4-0గోల్స్‌తో ఆధిక్యతలో నిలిచింది. 1న కొరియాతో, 3న హాంకాంగ్‌తో తలపడనుంది. స్క్వాష్ పురుషుల విభాగంలో భారతజట్టు సెమీస్‌కు చేరింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లోల భారత్ 2-0తో మలేషియాను చిత్తుచేసింది. టేబుల్ టెన్నిస్ పురుషుల విభాగం సింగిల్స్‌లో భారత్ పోరాటం ముగిసింది. ప్రి క్వార్టర్స్‌లో శరత్ కమల్, జి. సాథియాన్ ఓటమిపాలయ్యారు. సాథియాన్ 3-11, 3-11, 6-11, 3-11తో 2వ ర్యాంకర్ వాంగ్(చైనా) చేతిలో ఓడాడు. అయితే, భారత మహిళల బ్యాడ్మింటన్ జట్టు నిరాశపరిచింది. పీవీ సింధు నేతత్వంలో పేలవ ప్రదర్శన కనబరిచింది.

## గురుద్వారలోకి వెళ్లిన ఇండియన్ హైకమిషనర్, అడ్డగించిన సిక్కులు



బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామికి చేదు అనుభవం ఎదురైంది. స్కాట్లాండ్‌లో గురుద్వారాలోకి ప్రవేశించకుండా కొందరు ఆయనను అడ్డుకున్నారు. ఈ ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఖలిస్థానీ సానుభూతి నిజ్జర్ హత్య వ్యవహారంలో భారత్- కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో ఈ ఘటన జరగడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. గురుద్వారా కమిటీ ఇచ్చిన ఆహ్వానంతోనే అక్కడికి వెళ్లిన భారత దౌత్యవేత్త విక్రమ్ దొరైస్వామిని ఖలిస్థానీ మద్దతుదారులు ఆపారు. స్కాట్లాండ్‌లోని గురుద్వారాలోకి ప్రవేశించకుండా బ్రిటన్‌లోని భారత హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామిని ఖలిస్థానీ సానుభూతిపరులు అడ్డుకున్నారు. ఈ విషయంలో ఖలిస్థానీ సానుభూతిపరులను అడ్డుకునేందుకు గురుద్వారా సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. దీంతో అక్కడ కొద్దిసేపు తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది.

# స్కాట్లాండ్‌లో రెండు రైళ్ల ఢీ



స్కాట్లాండ్‌లోని హైలాండ్‌లో ఉన్న ఏవీమోర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఒకే ట్రాక్‌పై రెండు రైళ్లు ఒకదాన్నొకటి ఢీకొన్నాయి. శుక్రవారం రాత్రి 7:00 గంటలకు చోటుచేసుకున్న ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పలువురికి సంఘటనా స్థలంలోనే చికిత్స అందించి ఇళ్లకు పంపారు. బ్రిటన్ రాజధాని లండన్కు 965 కిలోమీటర్ల దూరంలో ఏవీమోర్ రైల్వే స్టేషన్ ఉంది. రైళ్లు ఢీకొనగానే వాటిలో ఉన్న ప్రయాణికులు హడలిత్తారు. ఏం జరుగుతుందో అర్థం కాక భయంతో వణికిపోయారు. రెండు రైళ్లు ఢీకొనగానే బోగీలు ఒక్కసారిగా కుదుపునకు గురవడంతో.. బోగీలలో ఉన్న ప్రయాణికులు అరవడం మొదలుపెట్టారు. కొన్ని బోగీలు రైల్వే ట్రాక్ పక్కనున్న గుంతలోకి దొర్లి పడిపోయాయి. అలా పడిపోయిన బోగీలలో ఉన్నవారికి గాయాలయ్యాయి. వాస్తవానికి గాయపడిన వారి సంఖ్య ఇంకా ఎక్కువే ఉండొచ్చని మీడియా వర్గాలు చెబుతున్నాయి.

ఈ ప్రమాదానికి గురైన రెండు రైళ్లలో ఒకటి 'ఫ్లయింగ్ స్కాట్స్మన్' మోడల్ కు చెందినది. ఇది చాలా దశాబ్దాల కిందటి రైలు. ఈ స్టీమ్ ఇంజిన్ రైలు గంటకు 100 మైళ్ల వేగంతో నడుస్తుంది. ఈ ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని స్కాట్లాండ్ పోలీసులు చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత ఏవీమోర్ స్టేషన్ మార్గంలో రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. అయితే ఈ ప్రమాదం జరిగినది ఒక ప్రైవేటు రైలు మార్గంలో, దీంతో ఆ రూట్‌లో రైలు సర్వీసులను క్రమబద్ధీకరించే సంస్థపై భారీ జరిమానా విధించే అవకాశం ఉందని అంటున్నారు. గతంలోనూ ఈవిధంగా రైలు ప్రమాదాలు జరిగినప్పుడు, రైల్వే రూట్ నిర్వాహక సంస్థలపై భారీ జరిమానాలు విధించారు.


పెద్దాయనా.. నేనున్నానంటూ
"మోత మోగించిన"
తెలుగోడు !!
THINK
TANK